నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | సెప్టెంబర్ 09 2023 | www.navatelangana.com

హెల్మెట్ ధరించి వాహనం నడిపినా జరిమానా

కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన బాధితుడు



నవతెలంగాణ-చేర్యాల : హెల్మెట్ ధరించి వాహనం నడిపినప్పటికీ పోలీసులు జరిమానా విధించారని చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన సుంకరి పరశురాములు శుక్రవారం పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పరశురాములు పేర్కొన్న వివరాల ప్రకారం... ఈ నెల 5న హెల్మెట్ ధరించి బైక్‌పై సిద్దిపేట నుంచి ఆకునూరు గ్రామానికి వెలుతుండగా కొండపాక మండలం దుద్దెడ క్రాస్ పెట్రోల్ పంపు సమీపంలో పోలీసులు ఆపి వివరాలు అడిగారు. హెల్మెట్ ధరించే ప్రయాణం చేశాను. పోలీసు సిబ్బంది హెల్మెట్ ధరించలేదంటూ రూ.235 జరిమానా విధించడంతో చలాన్ వచ్చింది. పోలీసు సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి అకారణంగా జరిమానా చెల్లించాలని చలాన్ వచ్చింది. జరిమానాను రద్దు చేసి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిపై చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ప్రజలపై అనవసర భారం వేయకుండా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

విద్యార్థిపై కొండముచ్చు దాడి

తీవ్రంగా గాయాలు.. ఆసుపత్రికి తరలింపు



నవతెలంగాణ - గుమ్మడిదల

విద్యార్థిపై కొండముచ్చు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన గుమ్మడిదల గ్రామంలో జరిగింది. ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న సుజిత్ కుమార్ అనే విద్యార్థి రోజు లాగే శుక్రవారం పాఠశాలకు వచ్చాడు. పాఠశాల ప్రారంభం కావడానికి సమయం ఉండడంతో తోటి విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో కొండముచ్చు (కొండెంగా) ఒక్కసారిగా ఆ విద్యార్థిపై దాడి చేసి.. వెంబడించి తీవ్రంగా గాయపరిచింది. స్థానికులు జోక్యం చేసుకొని కొండముచ్చుని అక్కడి నుంచి తరిమికొట్టారు. బాధిత విద్యార్థిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన సుజిత్‌కి పది కుట్లు పడ్డాయి. పాఠశాలలో భద్రత లోపం కారణంగానే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని.. స్థానికులు ఆగ్రహిస్తున్నారు. పాలకులు స్పందించి గ్రామాల్లోకి కోతులు, కొండెంగాలు రాకుండా ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

ఉప్పెనలా కదిలి ఉరుమై గర్జించి



- జిల్లా వ్యాప్తంగా వేలాదిగా వచ్చిన విద్యార్థులు
- అట్టహాసంగా ఎస్ఎఫ్ఐ ప్లీనరీ ప్రారంభం
- ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ గుండాల దాడి
- మొక్కవోని ధైర్యంతో కదం తొక్కిన విద్యార్థి లోకం
- విద్యా రంగ సమస్యలపై సమరశీల పోరాటాలు

'మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం' అంటూ ఉప్పెనలా కదిలారు. ఉరుమై గర్జించారు. దాడులకు జడువం. పోరుబాట వదలం అంటూ మొక్కవోని ధైర్యంతో కదం తొక్కారు. బారులుతీరిన చీమల దండులా కదిలొచ్చారు. పోరాడే యుక్తే కాదు.. ప్రతిఘటించే శక్తి ఉందని చాటారు. సంగారెడ్డి జిల్లా విద్యార్థి ఉద్యమ చరిత్రలో ఓ మైలురాయిలా నిలిచేలా భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్లీనరీ ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే సమావేశాల్లో తొలిరోజు నిర్వహించిన విద్యార్థి ర్యాలీ సక్సెస్ అయ్యింది. జిల్లా వ్యాప్తంగా వేలాదిలా విద్యార్థినీ, విద్యార్థులు స్వచ్ఛందంగా ఎస్ఎఫ్ఐ ర్యాలీ, సభకు తరలివచ్చారు. ప్లీనరీ సమావేశాల బహిరంగ సభకు ఆ సంఘం జాతీయ అధ్యక్షులు వీపీ సాను ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. జాతీయ, రాష్ట్ర నాయకుల ప్రసంగాలు విద్యార్థి లోకాన్ని ఆకట్టుకున్నాయి. మతోన్మాద గుండాలు దాడులు చేసినా జడిసేదిలేదంటూ హెచ్చరించారు'. ఎస్ఎఫ్ఐ నాయకత్వం సభల నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేసింది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి 10వ తేది నాటికి నిర్వహించి ప్లీనరీ సమావేశాలు రాష్ట్ర మహాసభలను తలపించేలా జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. తొలి రోజున నిర్వహించిన ర్యాలీ, బహిరంగ సభకు వేలాది మంది విద్యార్థులు రావడంతో సక్సస్ అయ్యింది. ఉదయం పూటే సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్, పటాన్‌చెరు ప్రాంతాల నుంచి వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు తరలివచ్చారు. స్థానిక ఐబీ సెంటర్‌కు చేరుకున్న విద్యార్థులు అక్కడి నుంచి ర్యాలీగా ప్రారంభమై న్యూ బస్టాండ్ మీదుగా బహిరంగ సభా స్థలి వరకు ర్యాలీగా వచ్చారు. ప్లీనరీ సమావేశాల సందర్భంగా నిర్వహించిన ర్యాలీ, సభకు వేలాది మంది రావడంతో కల్వకుంట్ల రోడ్డు కిక్కిరిపోయింది. ఎటు చూసినా ఎస్ఎఫ్ఐ జెండాలు చేతబూనిన విద్యార్థులే కనిపించారు. ర్యాలీకి ముందు భాగాన ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి. నాగరాజు, ఉపాధ్యక్షులు తాటికొండ రవి, సహాయ కార్యదర్శి మిశ్రీన్ సుల్తానా, అరవింద్, మహేష్‌లు నడిచారు. ఎస్ఎఫ్ఐ జిందాబాద్, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా నడిచారు. కబర్దార్ మతోన్మాదులారా అంటూ హెచ్చరించారు. ప్లీనరీ సమావేశాలు జరగకూడదనే కుట్రతో ఏబీవీపీ వాళ్లు దాడులు చేసినా ఎస్ఎఫ్ఐ ర్యాలీ, సభ విజయవంతంగా జరిగింది.



సమరశీల పోరాటాలు: తాళ్లపల్లి నాగరాజు

విద్యా రంగ సమస్యల పరిష్కారం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళపల్లి నాగరాజు అన్నారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్‌కు నిధులేవని చెప్పే సీఎం కేసీఆర్ తనతో పాటు మంత్రుల జీతాలకు మాత్రం నిధులేవని చెప్పగలడా అని ప్రశ్నించారు. విద్యా రంగ అభివృద్ధి కోసం ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీలేవీ అమలుకు నోచుకోవట్లేదన్నారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులకే ప్రయివేట్ యూనివర్సిటీలు, కళాశాలలను కట్టబెట్టి ఫీజుల రూపంలో దోపిడి సాగిస్తున్నారని విమర్శించారు. శాస్త్రీయ విద్యా విధానం కోసం ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. సంపన్నులకే అందుబాటులో ఉండేలా ఎన్ఈపీని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఎన్ఈపీని రద్దు చేసే వరకు ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. సైదాంతికంగా పోరాడే శక్తిలేని ఏబీవీపీ భౌతిక దాడులకు దిగుతుందన్నారు. సంగారెడ్డి, కరీంనగర్ వంటి ప్రాంతాల్లో దాడులు చేశారన్నారు. ప్రజాస్వామ్య యుతంగా పనిచేసే ఎస్ఎఫ్ఐ దాడుల సంస్కృతికి దూరంగా ఉంటుందని, అవసరమనుకుంటూ ప్రతిఘటన పోరాటాలు సైతం చేసే శక్తి ఉందన్నారు. దాడులు మానుకోకపోతే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.



ఎస్ఎఫ్ఐది పోరాటాల చరిత్ర: ఆర్ఎల్ మూర్తి

శాస్త్రీయ విద్యా విధానం కోసం, దేశ సమైక్యత, సమగ్రత కోసం పోరాటాలు చేసిన చరిత్ర మా సంఘానికి ఉందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అన్నారు. బహిరంగ సభకు అధ్యక్షత వహించిన ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరుపుకోవడాన్ని ఒర్వలేని సంఘ విద్రోహ శక్తుల దాడులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలకు నాంది పలికేందుకు ప్లీనరీ సమావేశాలు దోహదపడనున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయీకరణ, ప్రయివేటీకరణ చేస్తుందన్నారు. వీటికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు.



దాడులు దిగజారుడు చర్య: తాటికొండ రవి

ప్లీనరీ సమావేశాలు జరుపుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై అకారణంగా దాడులు చేయడం దిగజారుడు చర్య అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి అన్నారు. ఏబీవీపీ గుండాలు చేసిన దాడుల్ని ఆయన తీవ్రంగా ఖండించారు. చట్టపరంగా వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీన్ సుల్తానా మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థినీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. షీటీమ్‌లు షో టీమ్‌లుగా మారాయన్నారు. నల్గొండలో ఇద్దరు డిగ్రీ చదువుతున్న విద్యార్థినీలను ఆకతాయిలు వేధింపులకు గురిచేసినందున ఆత్మహత్య చేసుకున్నారని, ఇలాంటి సంఘటనలపై ప్రభుత్వం మౌనంగా ఉంటుందన్నారు. రాబోయే కాలంలో విద్యార్థినీలు మరింత చైతన్యవంతంగా పోరాడితే తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. రజనీకాంత్, సహాయ కార్యదర్శి దామెర కిరణ్, దాసరి ప్రశాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరవింద్, రమ్య, సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్, నాయకులు రజినీకాంత్, సతీష్, సంతోష్, సాక్షి, రాజేష్, సాక్షి, వాణి, విష్ణువర్దన్, రవి పాల్గొన్నారు.







విద్యార్థులకు చట్టాలపై అవగాహన

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



నారాయణరావుపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు మహిళల రక్షణ, చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్ సోషల్ మీడియా వల్ల జరుగుతున్న నష్టాల గురించి వివరించారు. మహిళలు గృహహింస, వరకట్నం, శారీరకంగా మానసికంగా హింసిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎవరైనా రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్, ఉపాధ్యాయులు, షీటీమ్ సిబ్బంది కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు ప్రేమలత, వీణకుమారి, ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల రిలే దీక్షలు

నవతెలంగాణ జిన్నారం



తమ డిమాండ్ల సాధన కోసం గత ఐదు రోజులుగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో శుక్రవారం జిన్నారం ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ,ఆపరేటర్ అనిత, సీఆర్పీలు వేణు, శ్రీనివాస్, మురళి, భాస్కర్, మెసెంజర్ కృష్ణ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకూర్తి కంటి ఆసుపత్రి వైస్ ఛైర్మన్ చిదుర సురేష్ సహకారంతో గ్రామస్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో సుమారు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు 25 మందికి ఆపరేషన్ అవసరమైనట్లు సూచించారు. అలాగే సుమారు 150 మందికి షుగర్, బీపీ టెస్ట్‌లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మణ్, జోన్ ఛైర్మన్ దొమ్మాట జగన్‌రెడ్డి, కోశాధికారి తిప్పారపు నాగరాజు, ఉపాధ్యక్షుడు బండ జగదీశ్వర్, తిప్పారపు అనిల్, సీనియర్ సభ్యులు సింగిరెడ్డి మల్లారెడ్డి, పెర్యాల సుధాకర్‌రావు, డాక్టర్ బద్దం తిరుపతిరెడ్డి, గంగం సంతోష్‌రెడ్డి, గుర్రాల సంజీవరెడ్డి, భైరినేని సుకుమార్‌రావు, భీంరెడ్డి రాజిరెడ్డి, తూటి చంద్రారెడ్డి, పొన్నం ఆంజనేయులు, జాలిగాం రాజు, గుగ్గిళ్ళ శ్రీనివాస్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన యువకుడి మృతి

నవతెలంగాణ దుబ్బాక రూరల్



కొద్ది రోజులుగా క్రితం పాముకాటుకు గురైన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన అక్బర్ పేట - భూంపల్లి మండలంలో చోటుచేసుకుంది. అక్బర్‌పేట-భూంపల్లి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏనగుర్తి గ్రామానికి చెందిన బాబు(28) రాఖీ పౌర్ణమి రోజు రాత్రి తిని ఇంటి బయట ఉన్న ఇసుకలో పడుకోగా పాముకాటుకు గురయ్యాడు. ఈ విషయం గమనించిన కుటుంబీకులు 108లో సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. బాబు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాబు తండ్రీ స్వామి మృతి చెందడంతో పెయింటింగ్ పనులు చేస్తూ తల్లికి చేదోడు వాదోడుగా ఉండేవాడు.నిరుపేద కుటుంబానికి చెందిన బాబు కుటుంబాన్ని ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఆదుకోవాలని ఏనగుర్తి గ్రామస్తులు కోరుతున్నారు. మరోవైపు బాబు తల్లి సత్తవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

10న సామాజిక పరివర్తన పాదయాత్ర

నవతెలంగాణ- దుబ్బాక



రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు, ఓటు హక్కు, పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరిచేందుకు ఈ నెల 10న రాయపోల్ మండలం బేగంపేట నుండి సామాజిక పరివర్తన పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. ముఖ్యాతిథిగా సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఛైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ మల్లెపల్లి లక్ష్మయ్య పాల్గొని ఈ పాదయాత్రను ప్రారంభిస్తారని చెప్పారు.శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో వారు మాట్లాడారు. డీబీఎఫ్, భీం సేఫ్, దళిత బహుజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి 20 వరకు నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక పరివర్తన పాదయాత్రలు చేపడుతున్నామన్నారు. ఈ పాదయాత్రలో దళిత,బహుజన వర్గాల ప్రజలు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఎం జిల్లా నాయకులు ఇస్తారి గల్లస్వామి, భీం శేఖర్,నాంపల్లి ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవ తెలంగాణ-మద్దూరు



మద్దూరు దూల్మిట్ట మండల కేంద్రాలలో పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఎలక్ట్రిసిటీ, చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, ర్యాంపు, తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి సంబంధిత గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. ఓటు యొక్క విలువ దాని యొక్క ప్రాముఖ్యత గురించి సంబంధిత గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎలక్షన్స్ గురించి ముందస్తు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాల పోలీస్ అధికారులతో సమన్వయంతో కలిసి విధులు నిర్వహించాలని, సంబంధిత పోలీస్ అధికారులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని ఎన్నికలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని షేర్ చేసుకోవాలని ఆయన సూచించారు. చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, ఏఎస్ఐ విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గీతారెడ్డి శకం

- రాజకీయంలో తిరుగులేని రాణిగా రాణింపు
- మంత్రి పదవులను నిర్వహించి పేరుగాంచిన నాయకురాలు
- ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని గీతారెడ్డి నిర్ణయం
- సమాలోచనలో కాంగ్రెస్ కార్యకర్తలు

నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడ్ అయినప్పటి నుంచి శాసనసభ స్థానంలో మాజీ మంత్రి దివంగత ఫరీదొద్దీన్ ప్రోత్సాహంతో అడుగుపెట్టిన గీతారెడ్డి బలమైన నాయకురాలుగా పేరుగాంచారు. జహీరాబాద్ నియోజకవర్గం నుంచి గెలుపొంది 2004 నుంచి 2009 వరకు భారీ పరిశ్రమలు చక్కెర ఎక్స్పోర్ట్ సమాచార శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి పదవులను విజయవంతంగా నిర్వహించి గుర్తింపు తెచ్చుకున్నారు. 2009 నుండి 2010 వరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా కూడా కొనసాగారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రజల నాడి పట్టుకున్న గీతారెడ్డి మొదట్లో గెలుపొందారు. అనంతరం కార్యకర్తలతో కలవడం.. సమస్యల పరిష్కారంలో అక్కడక్కడా కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి చివరికి తాను మహిళనని కార్యకర్తలు గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలపై పట్టు సాధించి రెండు పర్యాయాలు గెలుపొంది భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా పని చేశారు. మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి మృతి చెందడంతో రాజకీయంలో నెలకొన్న అస్థిరత్వం గీతారెడ్డికి మరోసారి కలిసి వచ్చింది. అధి ష్టానం నాటి ఆర్థిక మంత్రి రోశయ్యను ముఖ్య మంత్రిగా, గీతారెడ్డిని పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించారు. రాజకీయ ఒడిదుడుకుల మధ్య మాజీ మంత్రి ఫరీదొద్దీన్‌ను పార్టీ నుంచి అధిష్టానం సస్పెండ్ చేసింది.



అనంతరం గ్రూపులతో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బలహీన పడిపోయింది. అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే మాణిక్ రావు చేతిలో ఘోరంగా పరాజయం పొందారు. అనంతరం జహీరాబాద్ నుంచి ఇల్లు ఖాళీ చేసి సికింద్రాబాద్‌కు వెళ్లిపోయారు. అక్కడి నుంచి పార్టీ నియోజకవర్గం ఇన్చార్జిగా కార్యక్రమాలను కొనసాగిస్తూ వచ్చారు. ఒక సంవత్సరం ముందు జహీరాబాద్‌లో మళ్లీ ఇల్లును అద్దెకు తీసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో తాను జహీరాబాద్ అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. ఆరు నెలల నుండి ఆరోగ్యం సహకరించకపోవడంతో తాను ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయలేనని భావించి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వికారాబాద్‌కు చెందిన డాక్టర్ చంద్రశేఖర్‌ను జహీరాబాద్ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించి ఇక్కడికి పంపించింది. దీంతో గీతారెడ్డి రాజకీయ శకం ముగిసిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటీవల నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తలను కొందరిని పిలిపించుకుని సికింద్రాబాద్‌లోని తన నివాసంలో ఫేర్వెల్ పార్టీ కూడా ఇచ్చారు. తనకు ఇన్ని రోజులు సహకరించిన కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

కబర్దార్ మతోన్మాదులారా!

- ఏబీవీపీ గుండాల దాడుల్ని ఖండించిన జాతీయ, రాష్ట్ర నాయకులు
- ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రమేష్‌ను పరామర్శించిన పలువురు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్లీనరీ సమావేశాలు జరుపుకునేందకు ఏర్పాట్లు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై అకారణంగా ఏబీవీపీ వాళ్లు దాడులు చేశారు. గురువారం రాత్రి పూట ఐబీ సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ తోరణాలు, జెండాలను కార్యకర్తలు కడుతున్నారు. ఐబీ సెంటర్‌లో రాసిన గోడ రాతల్ని ఏబీవీపీ వాళ్లు చెడిపేశారు. అట్టి విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు ఫిర్యాదు చేశారు. అయితే రాష్ట్ర ఏర్పాట్ల కార్యక్రమాల్లో నిమగ్నమైన ఎస్ఎఫ్ఐ నాయకులతో ఏబీవీపీ నాయకులు కొందరు అక్కడికి వచ్చి గొడవకు దిగారు. మా ఏర్పాట్లను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ వాళ్లు దాడులు చేశారు. ఐబీ సెంటర్ పక్కనే ఉన్న ఆర్ఎస్ఎస్ ఆఫీస్‌లో మకాం వేసిన ఏబీవీపీ వాళ్లు మూకుమ్మడిగా దాడికి దిగారు. దీంతో ఎస్ఎఫ్ఐ వాళ్లు సైతం ప్రతిఘటన చేశారు. దీంతో ఇరువురి మధ్య కొట్లాట జరిగింది. ఈ దాడిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్‌ను ఏబీవీపీకి చెందిన ఓ వ్యక్తి చేతి కడెంతో దాడిచేసి కొట్టడంతో తలకు గాయమైంది. తీవ్రంగా రక్తం కారుతుండడంతో రమేష్ అక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో అతన్ని తోటి కార్యకర్తలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు రమేష్‌కు వైద్యం అందించారు. ఇరువురు కూడా పోలీసులకు పిర్యాదు చేయడంతో సీఐ శ్రీధర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



దాడిని ఖండించిన పలువురు

రమేష్‌పై జరిగిన దాడిని పలువురు తీవ్రంగా ఖండించారు. తీవ్రమైన గాయంతో బాధపడుతున్న రమేష్‌ను ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు పరామర్శించారు. ఏబీవీపీ వాళ్లు చేసిన దాడుల్ని తీవ్రంగా ఖండించారు. దాడులకు పాల్పడితే భయపడేది లేదని, అవసరమనుకుంటే ప్రతిఘటన చేసేందుకు సైతం సిద్ధమని హెచ్చరించారు. సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కె.రాజయ్య, సీఐటీయూ నాయకులు బీ. మల్లేశం, జి.సాయిలు, ఎం.యాదగిరి, నర్సింహ్మారెడ్డి, మహిపాల్, బాబురావు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, జిల్లా అధ్యక్షులు అశోక్, వ్యకాస జిల్లా కార్యదర్శి నర్సింహులు, రైతు సంఘం నాయకులు యాదవరెడ్డి, రాజయ్య, అదే విధంగా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు అడ్వకేట్ శ్రీనివాస్, మేలక కృష్ణయ్య, మద్దూరు లక్ష్మీ, బాలరాజు పరామర్శించారు.

అంగన్వాడీలపై అధికారుల బెదిరింపులు ఆపాలి

- ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఈనెల 11నుంచి నిరవధిక సమ్మె
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడి ఉద్యోగులపై అధికారుల బెదిరింపులు ఆపాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అంగన్వాడీ టీచర్స్, ఆయాలను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత గ్రాట్యూటీ, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. ఈనెల 11 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ ఉద్యోగులు 40 ఏండ్ల నుంచి పనిచేస్తున్నా.. నేటికీ కనీస వేతనం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, సర్వేలు, అనేక రకాల పనులు చేస్తున్నా.. వారి వేతనాలను మాత్రం పెంచలేదన్నారు. పెరుగుతున్న ధరలుకు అనుగుణంగా వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ హక్కుల కోసం, చట్ట ప్రకారం సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెలకు వెళుతుంటే పరిష్కరించాల్సిన ప్రభుత్వం.. అధికారులతో బెదిరింపులకు పాల్పడుతున్నదని దుయ్యబట్టారు. బెదిరింపులకు అంగన్వాడి ఉద్యోగులు భయపడనరని.. పోరాటాల ద్వారా వేతనాలు పెంచుకున్న చరిత్ర అంగన్వాడి ఉద్యోగులకు ఉన్నదని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. వెంటనే అంగన్వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పోరాటం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి. సాయిలు, నాయకులు రాజయ్య, యాదగిరి, నరసింహ రెడ్డి, విద్యా సాగర్, మైపాల్, నాగేశ్వరరావు, సురేష్, అనంతరావు, నర్సింలు, వంశీ, గౌరమ్మ, విజయలక్ష్మి, దశరథ్, సత్తయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం రెండు విభాగాలు, తెలుగు విభాగం, అర్థశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం, కాళోజీ జయంతి కార్యక్రమాలను కళాశాల సమావేశ మందిరంలో ప్రిన్సిపాల్ తాడేపల్లి పతాంజలి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'అక్షరరూపం దాల్చిన ఒకే ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక' అని కాళోజీ చెప్పిన వాక్యం ఈ రెండు సమావేశాల సంబంధాన్ని తెలుపుతుందన్నారు. వక్తలు, విద్యార్థులు అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం ప్రాముఖ్యత గురించి, కాళోజి గొప్పతనాన్ని గురించి తమ ప్రసంగాలలో వివరించారు. ఐక్యరాజ్యసమితి అక్షరాస్య తను ప్రాథమిక మానవ హక్కుగా పరిగణిస్తుందని కళాశాల ఆంగ్లోపన్యాసకులు వినాయక కుమార్ చెప్పారు. ప్రపంచంలో ఇప్పటికీ దాదాపు 773 మిలియన్ల మంది చదవలేని వారు ఉన్నారని, దీనివల్ల ప్రతి ఏడుగురిలో ఒకరు నిరక్షరాస్యులుగా ఉన్నారని భౌతికశాస్త్ర అధ్యాపకులు రాజిరెడ్డి తెలిపారు. అక్షరాస్యత వ్యక్తులకు వారి వ్యక్తిగత అభివద్ధికి ఒక వేదికను అందిస్తుందని.. ఆ తర్వాత మాత్రమే వారు దేశాభివద్ధికి దోహదపడగలరని వక్షశాస్త్ర అధ్యాపకులు డా.అనురాధ వివరించారు. టెహ్రాన్‌లోని విద్యా మంత్రుల ప్రపంచ సమావేశం 1965లో ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని ఏర్పాటు చేసిందని అర్థశాస్త్రోపన్యాసకురాలు డాడిపద్మ చెప్పారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం 2023 ఇతివత్తం(థీమ్) 'పరివర్తనలో ఉన్న ప్రపంచం కోసం అక్షరాస్యతను ప్రోత్సహించడం: స్థిరమైన మరియు శాంతియుత సమాజాలకు పునాదిని నిర్మించడమని విద్యార్థిని మనీష చెప్పారు. తరువాత ఈ సభకు అనుబంధంగా కొనసాగిన కాళోజి జయంతి సభలో తెలుగు విభాగ ఉపన్యాసకురాలు డాయస్ బేబీరమణి మాట్లాడుతూ.. కాళోజి కవితలను విశ్లేషించారు. ఈ సభలో గణితశాస్త్ర అధ్యాపకులు శరవయ్య, గణనయంత్ర అధ్యాపకులు భవాని, రసాయన శాస్త్ర అధ్యాపకులు శంకరయ్య, జంతుశాస్త్ర అధ్యాపకులు శంకరయ్య, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు చంద్రశేఖర్,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నరోత్తం

నవతెలంగాణ జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరోత్తంను రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన అనుచరులు జహీరాబాద్ పట్టణంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. తెలుగుదేశం నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నరోత్తం గీతారెడ్డికి మద్దతు ప్రకటించి ఆమె విజయానికి కృషి చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న రాజకీయ ఒడిదుడుకుల కారణంగా ఇటీవలే ఆ పార్టీకి రాజీనామా చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా వై.నరోత్తంను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి హరీశ్‌రావు నియామక పత్రాన్ని నరోత్తంకు అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
శనివారం | 09 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీలకు వీల్‌చైర్స్ అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్‌లో జిల్లాలోని 13 గ్రామీణ పీహెచ్‌సీ సెంటర్స్‌కు రోటరీ క్లబ్ అఫ్ మంజీరా, సంగారెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా 15 వీల్ చైర్స్ అందజేశారు. వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని రోటరీ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. గాయత్రి దేవి చేతుల మీదుగా ఈ వీల్‌చైర్స్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గాయత్రీ దేవి మాట్లాడుతూ.. పీహెచ్సీలకు రోటరీ క్లబ్ మంజీర ఆధ్వర్యంలో వీల్ చైర్ అందించడం అభినందినీయమన్నారు. రోటరీ క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. రోటరీ క్లబ్ బృందానికి అభినందించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మంజీరా అధ్యక్షులు నాగిరెడ్డి, కార్యదర్శి కిషన్, ఐసిఎం ప్రతినిధి డేనియల్ రాజు, చందర్, రెడ్ క్రాస్ జిల్లా మేనే జర్, లింగా గౌడ్,రోటరీ ప్రాంతీయ చైర్మెన్, డా.శశాంక్, యం.పాండురంగం, వైద్య శాఖ తరపున రఘు, సాగర్ సిబ్బంది పాల్గొన్నారు. సహకరించిన వారికి రోటరీ అధ్యక్షులు ఘనంగా సత్కరించారు.

'గొర్రెల పంపిణీ'తో గొల్ల కురుమల ఆర్థికాభివృద్ధి



నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణ సమాజంలోని బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఆర్థిక అభివృద్ధికి పాటు పడుతున్నాయని.. గొల్ల కురుమల సంక్షేమం కోసం గొర్రెల పంపిణీ పథకం ప్రవేశ పెట్టాం అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని ముత్తంగి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 12 మంది లబ్ధిదారులకుగొర్రెల యూనిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గొల్ల, కురుమ వర్గాల వారు తమ సంప్రదాయ వృత్తులలో సాధికారత సాధించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఒక లక్షా 75 వేల రూపాయల వ్యయంతో 20 మేకలు ఒక పొట్టేలును ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ ఉపేందర్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, నాయకులు వెంకట్ రెడ్డి,మీరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య,రామకృష్ణ, గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



నూతన ఆర్డీఓ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో గల రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత కార్యాలయం శిథిలావస్థలకు చేరినందున.. పట్టణంలోని ఒక ప్రభుత్వ భవనాన్ని ఆర్డీఓ కార్యాలయంగా మార్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రుబీన నజీబ్, జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్, ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్, డీటీ అనుదీప్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్‌గా నియమితులైన శంకర్‌ను జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు శుక్రవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, పార్టీ మొగుడంపల్లి మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ యాదవ్, పట్టణాధ్యక్షుడు సయ్యద్ మోహివుద్దిన్, దేవిథస్, జాదేవ్, జ్ఞానేందర్, సంజు కుమార్, సీతరం, శివరాం, హనము, చందరర్, సామి, కిరు, విజికుమార్, రాంసేటి, మధు చావాన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కి గ్లోబల్ బిజినెస్ అవార్డు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కి ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ బిజినెస్ అవార్డు లభించింది. హైదరా బాద్‌లో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ స్మిత భోగరాజు, వైస్ ప్రిన్సిపాల్ నాగమణి ఈ అవార్డును అందుకున్నారు.



కార్యకర్తకు ఏ ఆపదొచ్చినా.. ఆదుకుంటాం

నవతెలంగాణ-పుల్కల్

కార్యకర్తలకు ఎలాంటి ఆపదలు వచ్చినా తాము అండగా ఉండి ఆదుకుంటామని త్రిష దామోదర్ అన్నారు. పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని గంగోజిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కాశపాగ అమృతయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెల్సుకుని త్రిష దామోదర్ హుటాహుటినా మృతుని స్వగ్రామానికి వెళ్లి.. అమృతయ్య భౌతికాయంపై పుష్పగుచ్చం వేసి ఘనంగా నివాళ్లర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి.. తమకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంత్యక్రియల కోసం కొంత నగదును అందజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ చౌటాకుర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్, మాజీ సర్పంచ్ బాలా గౌడ్, మాజీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మౌలానా జమాల్ సాబ్ మాజర్, గ్రామ యూత్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, సమ్మయ్య, భాస్కర్ తదితరులు ఎపాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా విభాగం ఆధ్వర్యంలో 'కాళోజి' జయంతి వేడుకలను స్థానిక నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగిపేటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులకు తెలంగాణ యాస, ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. అడవి రాజు మాట్లాడుతూ.. తెలంగాణ భాష యొక్క గొప్పదనాన్ని తెలుపుతూ, శ్రీ కాళోజీ నారాయణరావు తెలంగాణ యాసలో రచించిన కవిత్వాలను రచనలను, ఆయన గొప్పదనాన్ని మరియు విద్యార్థులు తెలంగాణ భాష పరిరక్షణకై ముందుండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఆర్.లలిత అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ.గోపాల్, తెలుగు భాష అధ్యాపకులు మౌలానా, విద్యాసాగర్, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే ప్రగతి పథంలో రాష్ట్రం

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- జోగుపేటలో నియోజకవర్గస్థాయి ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-జోగిపేట

సీఎం కేసీఆర్ సారథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్తున్నదని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి అన్నారు. జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం అందోలు నియోజకవర్గం స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు సమాజ సేవలో ముందుండాలని.. ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడాలన్నారు. ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను సీఎం కేసీఆర్ బలోపేతం చేశారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. విద్యార్థులను సన్మార్గంలో పెట్టే బాధ్యత గురువులందరిదీ అన్నారు.

ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ.. సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులన్నారు. రాష్ట్రంలో 27శాతం కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా ఎదగలేక పోతున్నాయని.. వాటిని బలోపేత చేసే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు అవుతున్నా.. నేటికీ కొన్ని కుటుంబాలు ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నాయంటే అది పాలకుల తప్పేనన్నారు. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత 1009 ప్రభుత్వ గురుకుల పాఠశాలలను నెలకొల్పారన్నారు. రాష్ట్రంలో పదోన్నతుల కోసం 82 వేల మంది దరఖాస్తులు చేసుకోగా 14,600 మందికి పదోన్నతులు వస్తున్నాయన్నారు. భాష పండితులకు వారికి అండగా తీర్పు వస్తుందన్నారు. దీంతో 26,000 మందికి పదోన్నతులు వస్తాయన్నారు. పిఆర్‌సి, ఐఆర్ కమిటీ ఉంటుందన్నారు. 2003, 04 ఉపాధ్యాయ కాకుండా సీపీఎస్ రద్దు చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. కొందరు ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారని.. దేశంలో ఏ రాష్ట్రంలో తలసరి ఆదాయం మన రాష్ట్రం కంటే ఎక్కువ లేదని.. అందుచేతనే జీతాలు ఎక్కువగా వస్తున్నాయని స్పష్టం చేశారు. తలసరి ఆదాయం ఎక్కువగా ఉండడం వలన కూలీల రేట్లు కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు. సమాజాన్ని చైతన్యపరిచే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి మాట్లాడుతూ.. టెక్నాలజీ పరంగా ఎంత ముందుకు వెళ్లినా, గురువు స్థానం మాత్రం మారదన్నారు. ఏ రంగంలో విజయం సాధించిన దాని వెనకాల గురువు పాత్ర ఎంతో గొప్పదన్నారు. అనంతరం నియోజకవర్గం పరిధిలోని 135 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలు, ప్రశంసా పత్రాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు బాలయ్య, చైతన్య రెడ్డి, మమత, కృష్ణవేణి, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మానయ్య, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, మున్సిపల్ చైర్మెన్ మల్ల య్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, ఎంఈఓలు కృష్ణ, అంజయ్య, దశరథ్, శ్రీనివాస్, బిక్షా నాయక్, నీలకంఠం, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు దేవి సింగ్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు సాబీర్, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు రామ చందర్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు సుభాష్, దుర్గ య్య తపాస్ జిల్లా నాయకులు దత్తాత్రే తదితరులు పాల్గొన్నారు.



మదన్‌రెడ్డికే టికెట్ రావాలని.. మల్లికార్జున స్వామికి మొక్కులు

నవతెలంగాణ-హత్నూర

నర్సాపూర్ నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డికే మరోమారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ రావాలని కోరుతూ హత్నూర మండల సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే అభిమానులు శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పేద, ధనిక అనే భేదం లేకుండా అందరికీ సమానమైన గౌరవం ఇస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న నిస్వార్థ నాయకుడు మదన్‌రెడ్డికే తిరిగి అవకాశం రావాలని కోరుకున్నట్టు వారు తెలిపారు. దైవ దర్శనానికి వెళ్లిన వారిలో మల్కాపూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, రాజుగౌడ్, కిషోర్ గౌడ్, వార్డు సభ్యులు బిక్షపతి తదితరులు ఉన్నారు.

హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- జంగంపేట, వావిలాల గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాల ప్రారంభం



నవతెలంగాణ-జిన్నారం

సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలతో ముచ్చటగా మూడోసారి విజయం సాధించి.. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ నిలుస్తారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని జంగంపేట, వావిలాల గ్రామాల్లో రూ.85 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన గ్రామపంచాయతీ భవనాలను జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేశంగౌడ్, ప్రజా ప్రతినిధుల బృందంతో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. కాగా నాలుగున్నర లక్షల సొంత నిధులతో ఫర్నీచర్‌ను సైతం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన గ్రామ పంచాయతీల ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామపంచాయతీగా ఏర్పడిన నాటి నుండి జంగంపేట గ్రామంలో నేటి వరకు రెండున్నర కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు, గృహలక్ష్మి, మైనార్టీ బంధు, బీసీ బంధు పథకాలను అర్హులందరికీ అందిస్తామన్నారు. జంగంపేట గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ఆవరణలో రేకుల షెడ్డు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.45 లక్షల సీఎస్ఆర్ నిధులను కేటాయించిన హెటిరో డ్రగ్స్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు. భవిష్యత్తులోనూ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జంగంపేట గ్రామంలో వెంకటేశం గౌడ్ బృందం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జిఎంఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జోగు వెంకటయ్య, ప్రశాంతి నవనీత్ రెడ్డి, ఉపసర్పంచులు నవనీత రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రవీందర్ వార్డు సభ్యులు శంకరప్ప, నర్సారెడ్డి, దుర్గయ్య, నర్సింలు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేష్, హెట్రో పరిశ్రమ రామ్మోహన్ పంచాయత్ రాజ్ డీ ఈ సురేష్, జంగంపేట, వావిలాల గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో ప్రజా యుద్ధనౌక గద్దర్ కాంస్య విగ్రహం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.30 లక్షల సొంత నిధులతో 11 అడుగుల కాంస్య విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



నవతెలంగాణ-పటాన్‌చెరు

తొలి, మలి దశ తెలంగాణ పోరాటాల్లో కీలక భూమిక పోషించడంతోపాటు తన పాటలతో తెలంగాణ జాతిని ఏకం చేసిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణ పరిధిలోని జాతీయ రహదారి పక్కన బస్టాండ్ సమీపంలో రూ.30 లక్షల సొంత నిధులతో ఏర్పాటు చేయనున్న 11 అడుగుల కాంస్య విగ్రహ ఏర్పాటునకు శుక్రవారం శాసన మండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలవ లవేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా పటాన్‌చెరు లో 11 అడుగుల గద్దర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. సాధారణ బుర్రకథ కళాకారుడుగా ప్రారంభమైన గద్దర్ కళాజీవితం, విప్లవ రాజకీయాలతో మమేకమై, అనంతర కాలంలో తెలంగాణ సాధన కోసం సాగిన ఉద్యమంలో సాంస్కృతిక పోరాటంలో ఉన్నతస్థాయికి చేరిందన్నారు. కవిగా గద్దర్ ప్రజా కళలకు, ఉద్యమాలకు చేసిన సేవలు మరుపురానివని, వారు లేని లోటు పూడ్చలేనిదన్నారు. తెలంగాణ కోసం తన ఆట పాటలతో ప్రజల్లో స్వరాష్ట్ర చైతన్యాన్ని రగిలించిన గద్దర్ ప్రజాయుద్ధనౌకగా ప్రజల హృదయాల్లో నిలిచారని తెలిపారు. ప్రజలకోసం తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసి ప్రజలకోసమే బతికాడని అన్నారు. అతి త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాండు, మాజీ కార్పొరేటర్ అంజయ్య, దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త ఔషధాలకు అధిక ధర, సుదీర్ఘ ప్రక్రియే సవాళ్లు



నవతెలంగాణ-పటాన్‌చెరు

కొత్త ఔషధాలను మార్కెట్లలోకి తీసుకురావడానికి అధిక ధర, సుదీర్ఘ ప్రక్రియే పెద్ద సవాళ్లు అని ఇన్నాచురా సైంటిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో/ వ్యవస్థాపకుడు డాక్టర్ నందన్ కుమార్ దుద్దుకూరి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'చిన్న మాలిక్యూల్ ఔషధ ఆవిష్కరణ రంగంలోని సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై శుక్రవారం ఆయన అతిథ్య ఉపన్యాసం చేశారు. యాంటీబయాటిక్స్ బ్యాక్టీరి యాలో పెరుగుతున్న నిరోధకత సవాలును అధిగమిం చడంతో పాటు ప్రస్తుతం చికిత్స చేయలేని వ్యాధులకు కొత్త ఔషధాలను అభి ృద్ధి చేయాల్సిన తక్షణ అవసరం ఉందన్నారు. ప్రోడాక్ట్ ప్రాము ఖ్యతను చెబుతూ, ఇది వర్ధమాన ఫార్మ సీ వ్యవస్థకు గణనీయమైన నిధుల పొందే వెసులు బాటును కల్పిస్తోందన్నారు. విద్యార్థులు తదుపరి అధ్యయనాలను కొనసాగించాలని, ప్రోడాక్ట్ పెట్టుబడి పెట్టడం వల్ల భవిష్యత్తులో వచ్చే వ్యాధుల నివారణకు మార్గం సుగమం అవుతుం దని డాక్టర్ దుద్దుకూరి చెప్పారు. తొలుత, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొ.జి.ఎస్.కుమార్ అతిథిని స్వాగతించి, సత్కరించారు.

మోహినియాట్టం ప్రదర్శన..



పరిశోధన విద్యార్థిని (రీసెర్చ్ స్కాలర్), దూరదర్శన్‌లో 'బీ' గ్రేడ్ ఆర్టిస్ట్ శ్రీజ శ్రీకాంత్ శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లో 'మోహిని యాట్టం' ను ప్రదర్శించి, ఆహూతుల ప్రశంసలందుకున్నారు. ఆనందు మురళి (గాత్రం), టి. అక్షయ (నట్టువాంగం), శ్రీకాంత్ విశ్వనాథన్ (మృదంగం) ఆమెకు సహకరించారు.

జోగిపేట అభివృద్ధికి ఎల్లవేళలా కృషి

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- రూ.50 లక్షల సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేసి కృషి చేస్తున్నానని.. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని బృందావన్ కాలనీలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మున్సిపాల్టీల బలోపేతం కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేస్తున్నారన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో సీసీరోడ్లు, మురికి కలలు దాదాపుగా చివరి దశకు వచ్చాయన్నారు. మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అనంతరం కాలనీవాసులు ఆయన్ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బృందావన్ కాలనీ అధ్యక్షులు శ్రీకాంత్, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్ల య్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు మాధవి వెంకటేశం, నాగ రాజు, దుర్గేష్, చందర్, బీఆర్ఎస్ నాయకులు నాగ రత్నం గౌడ్, రవీంద్రగౌడ్, లక్ష్మణ్, బిర్లా శంకర్, కాలనీ కార్యదర్శి సత్య ప్రకాష్, సభ్యులు జగదీశ్వర్, లక్ష్మణ్, విజయ్, శ్రీనివాస్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంతో అధిక లాభాలు

నవతెలంగాణ-జహీరాబాద్



తేనెటీగల పెంపకంతో అధిక లాభాలు సాధించవచ్చని కెవికె శాస్త్రవేత్త స్నేహలత అన్నారు. డీడీఎస్ కెవికె, జహీరాబాద్ ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగలు పెంపకం పై రైతులకు ఐదు రోజులు శిక్షణ నిర్వహించారు. అందులో భాగంగా డా.ఎన్.స్నేహలత సస్యరక్షణ శాస్త్రవేత్త, తేనెటీగల యొక్క ప్రాముఖ్యతను, వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో తేనెటీగలకు అనుకూలంగా ఉండే పంటలు, తేనె ఉత్పత్తులు, వాటి ఉపయోగాలు, మార్కెటింగ్ , తేనె తీసే యంత్రాలను గురించి వివరించారు. తేనెటీగల పెంపకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలను గురించి వివరిం చారు. తేనెటీగల బాక్సులు హ్యాండ్లింగ్, తేనెటీగలలో వివిధ జాతులను గుర్తించడం, తేనెటీగల పెంపకంలో వచ్చే రోగాలను గుర్తుపట్టడం, వాటిని అరికట్టడం ఎలా అని క్లుప్తంగా వివరించారు. రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. రైతులు ఈ శిక్షణ కార్యక్రమంలో పొందిన సర్టిఫికెట్‌ను ప్రభుత్వం తేనెటీగల పెంపకంపై అందించే రాయితీలకై ఉపయోగించి ఆర్థికంగా లబ్ది చెందవచ్చు అని సస్యరక్షణ శాస్త్రవేత్త రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, కె.వి.కె స్టాఫ్ జి. శైలజ ఉద్యాన శాస్త్రవేత్త, ఈ. స్వామి పిఏ సాయిల్ సైన్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడిని ఖండించిన చుక్క రాములు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్‌కు పరామర్శ



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజాస్వామ్యయుతంగా విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై అమానుషంగా దాడి చేయడం సరైనది కాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. గాయాలకు గురైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్‌ను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. భౌతిక దాడులు చేసే సంస్కృతి సరైన కాదన్నారు. సంగారెడ్డి పట్టణంలో జరుపుకునేందుకు ఏర్పాటు చేస్తున్న సందర్భంలో అకారణంగా ఏబీవీపీ వాళ్ళు దాడి చేసి కొట్టడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్యతంగా సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల పక్షాన నిలబడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడులు చేస్తే ప్రజలు సహించరని స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పరామర్శించిన వారిలో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే. రాజయ్య, జిల్లా యాదవ రెడ్డి, నాయకులు అశోక్ ఉన్నారు.

సీపీఐ నాయకుల పరామర్శ..

ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులపై ఏబీవీపీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.మహబూబ్ ఖాన్ అన్నారు. తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్‌ను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ.. ఏబీవీపీ సమావేశాలు ముగియడంతో.. ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలకు ఏర్పాట్లు చేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రమేష్‌తోపాటు నాయకులు, విద్యార్థులపై గురువారం రాత్రి పని గట్టుకొని ఏబీవీపీ నాయకులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. దీంతో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ తలకు తీవ్ర గాయాలయ్యా యన్నారు. వామపక్ష భావజాలాన్ని, సిద్ధాంతాన్ని ప్రత్యక్షంగా ఎదుర్కోలేక ఏబీవీపీ గుండాలు దాడులకు పాల్పడుతున్నారని.. ఇది విద్యార్థి ఉద్యమాలకు ఆటంకపరిచే విధానమన్నారు. విద్యార్థి సంఘాలు విద్యార్థుల సమస్యలపై పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహించి.. ఎవరి సత్తా వాళ్ళు చాటుకోవాలి తప్ప, దాడులకు దిగి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదన్నారు. భవిష్యత్తులో ఈ విధమైన చర్యలకు పాల్గొంటే వామపక్ష విద్యార్థి సంఘాలు అయిన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ తదితర సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మహేష్, మోహన్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్, ఎల్పిహెచ్ఎస్ జిల్లా నాయకులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.



రైతుల పొలాలకెళ్లే దారిని పునరుద్ధరించాలి



నవతెలంగాణ-కొండాపూర్

పొలాల వద్దకు వెళ్లే దారిని ఓ వ్యక్తి దున్నడంతో.. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆ దారిని పునరుద్ధరించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య, ఉపాధ్యక్షులు యాదవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో గత 50 ఏండ్ల నుంచి దాదాపు 60 మంది రైతుల పొలాలకు వద్దకు వెళ్తున్న దారిని.. గ్రామానికి సంబంధించిన ఓ పెద్ద మనిషి ఏడాది క్రితం దున్నారని అన్నారు. దీంతో గతేడాది పొలాల వద్ద నుంచి పంటను గ్రామంలోకి తీసుకు రావడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం పంటలకు ఎరువులు వేయాలన్నా.. అస్సలు పొలం వద్దకు వెళ్లాలంటేనే నానా అవస్థలు పడాల్సి వస్తోందన్నారు. దాదాపు కిలోమీటర్ మేర కాలినడకన భుజాలపైన ఎరువులు తీసుకుని వెళ్లాల్సి వస్తున్నదన్నారు. సంబంధిత ప్రభుత్వ రెవెన్యూ అధికారులు, గ్రామ పరిపాలన యంత్రాం గం వెంటనే స్పందించి.. దాదాపు 50 కుటుంబాలకు పైగా ఉన్న రైతులకు దారిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం ఆ చేస్తామని హెచ్చరించారు. అనంతరం రైతు సం ఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్ శేఖ ర్, కార్యదర్శిగా ల్యాఖత్ అలి, శ్రీకాంత్ ప్రభువు, కే.శేఖర్, రఫీ, శ్రీనివాస్, అంజనేయులు, మోహన్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అందోల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-పుల్కల్



రాబోయే ఎన్నికల్లో అందోల్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడడం ఖాయమని ఆ పార్టీ చౌటకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదేండ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ తొమ్మిదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అనేక అష్ట కష్టాలు పడ్డార న్నారు. ఎన్ని కుతంత్రాలు పన్నినా.. వచ్చే ఎన్నికల్లో అందోల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

నవతెలంగాణ 3
మెదక్
శనివారం | సెప్టెంబరు 09 2023 | www.navatelangana.com

చెరువులను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

బంగాళాకాతంలో ఏర్పడిన అల్ప పీడనంతో భారీ వర్షాలు కురిసినప్పటికి చెరువులకు ఎక్కడ కూడా నష్టం జరగ లేదని ఇరిగేషన్ శాఖ డీఈ శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్ మండలంలోని వెంకటాపూర్, కిష్టాపూర్ గ్రామాలలోని చెరువులను పరిశీలించారు. వెంకటాపూర్‌లో గ్రామ చెరువు తూము నుండి లీకేజి అవుతున్నట్టు తెలియడంతో వెంటనే పరిశీలించి మరమ్మత్తు చేపట్టారు. ఈ సందర్భంగా డీఈ శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన మీషన్ కాకతీయ ద్వార చెరువులు కుంటలు నీటి సామర్థ్యాన్ని తట్టుకునే స్థితిలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఏఈ అనురాధ, వర్క్ ఇన్స్‌పెక్టర్ రాజులతో పాటు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ తోబుట్టువు బాండ్ల అందజేత



నవతెలంగాణ-నార్సింగి

ఇందిరమ్మ తోబుట్టువు కార్యక్రమంలో భాగంగా "ఆడ పిల్ల బరువు కాదు-ఆడ పిల్ల బహుమానం" అనే నినాదంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యురాలు కత్తి కార్తీక గౌడ్ ఇందిరమ్మ తోబుట్టువు బాండ్లను అందజేశారు. దుబ్బాక నియోజకవర్గంలో ఇటీవల జన్మించిన ఆడ శిశువు లకు బేబీ కిట్, బేబీ డ్రెస్‌లతో పాటు పాప పేరున రూ. 5 వేల విలువ చేసే పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేస్తున్నారు. నార్సింగి మండల కేంద్రానికి చెందిన ఎర్రగొల్ల సుస్మిత-హరీష్ దంపతులకు, మండలం లోని నర్సంపల్లి గ్రామానికి చెందిన చామర్తి ప్రవల్లిక-స్వామి దంపతులకు ఆడ శిశువు జన్మించింది. విషయం తెలుసుకున్న కత్తి కార్తీక టీమ్ సభ్యులు కత్తి కార్తీక ఆదేశాల మేరకు వారిరువురికి బేబీ డ్రెస్, బేబీ కిట్ ఐదు వేలు ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి రవీందర్, భీమగారి కిషన్, బిక్షపతి, ఖుర్షీద్ ఖాన్, ముహమ్మద్ అబ్దుల్ ముజీబ్, నియోజకవర్గానికి చెందిన నాయకులు టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల్ శ్రీనివాస్ రావు, ఐరేని సాయి తేజ గౌడ్, హరీష్, సీనియర్ నాయకుడు మల్లేశంలు పాల్గొన్నారు.

పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయధికారి



నవతెలంగాణ- కొల్చారం

మండలంలోని యెనగండ్ల, కోనాపూర్ గ్రామ శివారుల్లో రైతులు సాగుచేసిన పత్తి పంటలను శుక్రవారం మండల వ్యవసాయధికారి శ్వేతకుమారి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షం వలన పంటలలో నీరు చేరడంతో వేరు వ్యవస్థ కుళ్ళిపోతుందన్నారు. రైతులు వీలైనంత తొందరగా కాలువలు చేసి నీటిని బయటకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట ఏఈవో అంబిక, రైతులు మల్లేశం తదితరులు ఉన్నారు.

పార్టీ అభివృద్ధికి పాటుపడాలి

రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త నుంచి నాయకుని వరకు పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డి సూచించారు. మనోహరాబాద్ మండలంలోని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడ గ్రామ బీఆర్ఎస్ పార్టీ కమిటి అధ్యక్షులుగా ఎన్నికైన గోత్రాల స్వామి శుక్రవారం హైదరాబాద్‌లోని చైర్‌పర్సన్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డి స్వామిని శాలువాతో సన్మానించి పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందేవిధంగా చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. పార్టీలో ఉన్న ప్రతి నాయకులు కార్యకర్తలు పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేసి అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్, నాయకులు వెంకటేష్‌లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో నలుగురు లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లబ్దిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ పనిచేస్తున్నట్టు తెలిపారు. దేశంలోఎక్కడాలేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ఆదుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను అప్‌గ్రేడ చేసి వైద్య సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే మెరుగైన వైద్య సేవలు అందుతున్నట్టు తెలిపారు. ఎవరైనా వైద్యం కోసం కార్పోరేట్ ఆసుత్రులకు వెళ్లి ఇబ్బందులు పడే వారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులు పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



హనుమాన్ మందిరంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మండలంలోని కోనాయిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో జరుగుతున్న దేవాలయ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు యజ్ఞం, హెూమాలు జరుగుతాయని తెలిపారు. సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు తెలిపారు. భక్తి శ్రద్దల మద్య జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి గ్రామం నుంచే కాకుండా ఇతర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని నాయకులు బాషబోయిన చంద్రశుఖర్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకునే ప్రభుత్వం బీఆర్ఎస్

యువ నాయకులు సిందె చంద్రం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావ్‌లు ఎప్పుడు ముందుంటారని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సిందె చంద్రం పేర్కొన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావ్ ప్రత్యేక చొరవతో సిందె చంద్రం సహకారాంతో తూప్రాన్ మండలం నర్సంపల్లికి చెందిన శ్రీనివాస్‌కు మంజూరైన రూ.42500 ల చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సిందె చంద్రం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలతో ఆదుకుంటుందన్నారు. పేద ప్రజలు ఎక్కడా ఆపదలో ఉన్నా వారిని ఆదుకుంటున్నట్టు తెలిపారు. ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలను అందుకుంటున్న ప్రతి పేద వాడి కళ్ళల్లో ఆనందం మరువలేనిదన్నారు. ఆపద వచ్చిన ప్రతి ఒక్కరిని శక్తి ఉన్నంత కాలం ఆదుకుంటానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

కలెక్టరేట్ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్ : కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శుక్రవారం మెదక్ నూతన సమీకృత కలెక్టరేట్‌లోని వివిధ శాఖల కార్యాలయాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్లో ఉన్న అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. కలెక్టరేట్లోని అన్ని శాఖల కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయా శాఖల అధికారులు ఆదేశించారు. వారంలో రెండు సార్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలోని గార్డెన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, వాహనాలను నిర్దిత ప్రదేశాలలో పార్కింగ్ చేయాలని సూచించారు. అనంతం కలెక్టరేట్ లోని సెక్యూరిటీ సిబ్బంది, స్వీపర్లు, ప్లంబర్లు, ఎలక్ట్రిషన్లకు యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులా..అరాచక శక్తులా..

- ఏబీవీపీ గుండాల దాడులను ఖండిస్తున్నాం
- ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలు అడ్డుకునేందుకు ఎబివిపి కుట్ర
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, సంతోష్
- ఏబీవీపీ దిష్టిబొమ్మను దహనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



నవతెలంగాణ-మెదక్ టౌన్

విద్యారంగ సమస్యల పై పోరాటం చేతకాక, పోరాడేవారి పై భౌతిక దాడులకు పాల్పడుతున్న ఎబివిపి నాయకులు విద్యార్థులా.. అరాచక శక్తులా అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, సంతోష్ ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు ఎస్ఎఫ్ఐ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం మెదక్ పట్టణంలో ఏబీవీపీ గుండాల దిష్టిబొమ్మను ఎస్ఎఫ్ఐ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్, సంతోష్‌లు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ ఎదుగుదలను చూసి ఓర్వలేని మతోన్మాద ఎబీవీపీ ఈ సమావేశాలను అడ్డుకునేందుకు పక్కా ప్రణాళికతో దాడులకు పాల్పడినట్లు తెలిపారు. ప్లీనరీ ఏర్పాట్లలో జెండాలు, బ్యానర్స్ కడుతున్న క్రమంలో కావాలని గొడవ సృష్టించి కర్రలతో, రాళ్ళతో సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్‌పై దాడి చేశారన్నారు. ఈ ఘటనలో రమేష్ తల పగిలి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. రమేష్‌తో పాటు జిల్లా నాయకత్వంపై ఎబీవీపీ దుండగులు తీవ్రంగా దాడిచేసినట్లు తెలిపారు. సామాన్య ప్రజలను సైతం బెంబేలెత్తించారని, పార్క్ చేసిన ఆటోను ధ్వంసం చేసినట్లు తెలిపారు. విద్యార్ధి సంఘం పేరుతో ఎబివిపి ఆరాచకాలు సృష్టిస్తుందని విమర్శించారు. విద్యార్ధి సమస్యల పై చేతనైతే పోరాడాలి, కానీ పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసి ఎదుగుదలను అడ్డుకోవాలనుకుంటే చరిత్రలో ఏం జరిగిందో ఎబీవీపీ తెలుసుకోవాలన్నారు. సమాజంలో ప్రజల కోసం పని చేసే వారిని తయారు చేయాలి, కానీ ఆరాచకలు సృష్టించేవారిని కాదని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబీవీపీ నాయకులు చేసిన ఈ దాడిని ప్రజాస్వామిక వాదులు, మేథావులు, అభ్యుదయ శక్తులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఆరాచకం సృష్టిస్తున్న ఎబీవీపీ గుండాలను శిక్షించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమ అస్తిత్వం కాపాడుకోవడం కోసం ఎబీవీపీ ఇలాంటి దాడులు చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశం, జగన్ ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో పరిశ్రమ ముందు ధర్నా
- సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున్న ఆందోళనలు
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు



నవ తెలంగాణ-కౌడిపల్లి

పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున్న ఆందోళనలు చెప్పాడతామని శ్రీనివాస పరిశ్రమ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ పరిశ్రమలో కార్మిక చట్టాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా పరిశ్రమ నడుపుతున్నారని మండిపడ్డారు. నిత్యావసర ధరలు ఆకాశం వైపు చూస్తుంటే కార్మికుడి వేతనాలు మాత్రం పాతాళానికి పడిపోతున్నాయని మండిపడ్డారు. అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులకు జీఓ నంబర్ 33 ప్రకారం వేతనాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. కేవలం రూ.10 వేలు ఇస్తూచేతులు దులిపేసుకుంటున్నారని మండిపడ్డారు. డబుల్ డ్యూటీ చేసిన వారికి డబల్ డ్యూటీ కట్టించకుండా కేవలం సింగల్ మాత్రమే ఇస్తున్నారన్నారు. కనీసం కార్మికులకు ఇచ్చే వేతనాల పే స్లిపులు ఇవ్వడం లేదన్నారు. కార్మికులందరికి ఈఎస్ఐ, పీఎఫ్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సల్మాన్, విజయ్, సాయి కుమార్, శ్రీకాంత్, నరేష్, శివకుమార్, శ్రీనివాస్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

మనం లైఫ్ సేవర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



నవతెలంగాణ-పాపన్నపేట

లైఫ్ సేవర్స్ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో మండల పరిధిలోని కుర్తివాడలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ కొత్తూరి స్రవంతి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి అమెరికా వైద్యుల చేత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతకుముందు అమెరికా వైద్యులకు గ్రామానికి చెందిన విద్యార్థులు గోపికలు, శ్రీకృష్ణుని వేషధారణలో కోలాటం ఆడుకుంటూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమెరికా గ్లోబల్ ఫస్ట్ రెస్పాండర్ డాక్టర్స్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజా గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెగ్యా నాయక్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు, యువజన సంఘాల నాయకులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అసమర్థత వల్లే మెడికల్ కళాశాల మంజూరులో జాప్యం

- మెదక్‌ను నిలువునా ముంచిన మంత్రి హరీష్ రావు
- మెదక్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- తెలంగాణ పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ
- కేసీఆర్, హరీష్ రావు, పద్మ దిష్టిబొమ్మల దహనం



నవతెలంగాణ-మెదక్

మెదక్ ఎమ్మెల్యే అసమర్థ వైఖరి వల్లనే మెదక్‌కు మెడికల్ కళాశాల మంజూరులో జాప్యం జరిగిందని తెలంగాణ పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆరోపించారు. శుక్రవారం మెదక్ జిల్లాను కాదని కామారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో ఈ నెల 15న కొత్త మెడికల్ కళాశాలలను ప్రారంభిస్తామని మంత్రి హరీష్ రావు ప్రకటించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ మెదక్ పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిల దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మ్యాడం బాలకృష్ణ మాట్లాడుతూ మెదక్‌లో మెడికల్ కళాశాల మంజూరు చేసి తరగతులను ప్రారంభిస్తామని గత సంవత్సరం అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి హరీష్ రావు ఇచ్చిన హామీ మరిచి కొత్త జిల్లాలు అయిన కామారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో ఈ నెల 15న కొత్త మెడికల్ కళాశాలలను ప్రారంభిస్తామని చెప్పడం అన్యాయమన్నారు. గత సంవత్సరమే మెడికల్ కళాశాల మంజూరైందని సీఎం కేసీఆర్, హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసిన ఎమ్మెల్యే మెదక్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మెదక్‌ను నిలువునా ముంచిన హరీష్ రావును అందలమెక్కించి మాట్లాడే ఎమ్మెల్యే సిగ్గుపడాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. మెదక్ జిల్లాకు ఇంత అన్యాయం జరుగుతున్నా నోరుమెదపలేని అసమర్థ ఎమ్మెల్యే రాష్ట్రంలో ఎక్కడా లేరని, ఇది మెదక్ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, మెదక్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సంతప్ప, కొండా సంజీవ్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, చిన్న శంకరంపేట్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాడూర్ నవీన్, జాకీర్, బాలరాజ్ గౌడ్, శివకుమార్, కోటిరాజు, నాగరాజు, మధుసూదన్, రాజు, మధు, వెంకట్రావు, కిషన్, మహేష్, ప్రభాకర్, జకర్య, గణేష్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జెడ్పీటీసీ



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి తన దైన శైలిలో మండలంలో పలు అభివృధి కార్యక్రమాలు చేస్తూ మండలాన్ని అభివృధి పథంలో నడిపిస్తున్నారు. మండలంలో మునుపెన్నడూ లేనివిధంగా సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, పాఠశాల భవనాలు వంటి పనులకు అటు మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఇటు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ హేమ లతా గౌడ్‌ల సహకారంతో నిధులు తెస్తూ మండల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తున్నారు. తండ్రి బానాపురం శివా రెడ్డి 11 ఏళ్ల పాటు నార్సింగి సర్పంచ్‌గా వ్యహరించి పలు అభివృద్ధి పనులు చేపట్టారు. తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 23 కోట్ల పై చిలుకు అభివృద్ధి పనులు చేపట్టారు. 1994 లో "ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ" ద్వారా మహిళలకు, ఇటుక బట్టి, కోళ్ల ఫారం లాంటి వ్యాపారులకు రుణాలు సమకూరిస్తూ సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. తన రాజకీయ ప్రస్థానాన్ని 2001 లో ఉమ్మడి మండలంలో సొసైటీ చైర్మన్‌గా మొదలు పెట్టారు. అప్పట్లో గోడౌన్ నిర్మించి ఫెర్టిలైజర్‌ల అమ్మకం ద్వారా రూ.7.70 లక్షల లాభం సమకూర్చి రికార్డు సృష్టించారు. అనంతరం వైస్ ఎంపిపి, ఎంపిపి, చేగుంట మండలానికి తొలి ఏఎంసి చైర్మన్‌గా వ్యవహరించి రూ.35లక్షల తో 10 ఎకరాల భూమిని కమిటీ కి సమకూర్చారు. మండల వ్యాప్తంగా సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.5.1 కోట్లు, బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.14.25 కోట్లు, కమ్యూనిటీ భవనాలకు రూ.1.02 కోట్లు, 6 బోరు మోటార్లు, మురుగు కాలువలు, మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి రూ.52 లక్షలు మంజూరు చేయించారు. ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులు, అంగన్వాడి, మహిళా భవనాలు నిర్మాణాలు జరిపించారు. ఇలా పెద్ద చిన్న పనులు మొత్తం కలిపి 23.10 కోట్ల తో మండలం లో అభివృధి కార్యక్రమాలు చేపట్టారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, జెడ్పి చేర్ పర్సన్ హేమలతా శేఖర్ గౌడ్‌ల సహాయ సహకారాలతోనే అభివృద్ధి పనులు సాధ్యం అయ్యాయని, భవిష్యత్తులో కూడా ఇలా అభివృద్ధి పనులు చేస్తానని కృష్ణా రెడ్డి తెలిపారు.

కేసీఆర్ సారూ.. మా మొర ఆలకించండి

- ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి ఆదుకోండి
- బతుకమ్మ ఆటపాటలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన




నవతెలంగాణ-మెదక్

తెలంగాణ బిడ్డలమైన తమ మొరను ఆలకించి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జేఏసీ ఉద్యోగులు కోరారు. మెదక్ కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా శుక్రవారం బతుకమ్మ ఆట పాటలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను (అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్, సిస్టం అనలిస్ట్, టెక్నికల్ పర్సన్స్, కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్, యుఆర్ఎస్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, ఎంఐఎస్, డాటా ఎంట్రీ ఆపరేటర్, డిఎల్ఎంటి మెసెంజర్, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్, ఐఈఆర్ పి) వెంటనే విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగులకు రూ.10 లక్షల జీవిత బీమా, ఆరోగ్య భీమా కల్పించాలని, మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమాలను ఈ నెల 11 వరకు కొనసాగించి, సమస్యలను పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కవిత, పాషా, సంపత్ , గట్టయ్య, రాజశేఖర్, ఆంజనేయులు, వెంకటేష్, రమేష్, చందు, రాజశేఖర్, కనకరాజు, శ్రీనివాస్, సంతోష్, రమేష్, శ్రీకాంత్, మహేశ్వరి, శారద, మంజుల, మల్లిక, అమల, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

బీసి సింహగర్జనను విజయ వంతం చేయాలి

బీసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



సరూర్ నగర్‌లో ఈ నెల 10వ తేదిన నిర్వహించే హలో బీసీ చలో సరూర్‌నగర్ గ్రౌండ్ బీసీల సింహ గర్జన మహా సభకు జిల్లా నుంచి ప్రతి ఇంటి నుంచి ఒకరు చొప్పు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్‌గౌడ్ కోరారు. శుక్రవారం తూప్రాన్‌లో బీసీల సింహ గర్జన వాల్‌పోస్టర్‌ను బీసీ విద్యార్థి సంఘంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌గౌడ్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 60 సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. మేమెంతో మాకంత కులానికో సీటు బీసీలకే ఓటు, ఓటు మనదే సీటు మనదే, ఇదే మా విదానం బీసీల నినాదం అన్నారు. సబ్బండ కులాలకు సామాజిక న్యాయం, రాజ్యాధికారం దక్కాలనే నినాదంతో 10న చేపట్టే బీసీల సింహగర్జన మహా సభను విజయవంతం చేయడానికి ఇంటికొకరు బండి తీసుకుని తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గౌటి బాలేష్, పోలీస్ దేవెందర్, రాపోలు పర్వతాలు, హరిలాల్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు ఏశం మల్లేష్‌యాదవ్, వనం భరత్, కటికె సాయి మనోజ్, జక్కపురం వినోద్, మన్నె సాయికుమార్, సల్మాన్, ఇబ్రహీం పాల్గొన్నారు.

తెలంగాణలో అంగన్వాడీలకు మెరుగైన వేతనం

- అంగన్వాడీల సేవలు అమోఘం
- మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

అంగన్వాడి కార్యకర్తలకు ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన వేతనం అందించడం జరుగుతుందని మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి అన్నారు. శుక్రవారం పౌష్టిక ఆహార కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ పట్టణంలో రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి. ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్వాడి టీచర్లు గ్రామాలలో గర్భిణీ బాలింతలకు, చిన్న పిల్లలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ, బాలింతలతోపాటు చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారని గుర్తు చేశారు. ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అంగన్వాడీ టీచర్లు గ్రామాలలోని గర్భిణీ బాలింతలకు చిన్నారులకు మంచి సేవలు అందించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో భార్యాభర్తలు కష్టపడితేనే జీవనం ముందుకు సాగుతుందన్నారు. అందుకే ప్రతి మహిళలు తమ స్వశక్తిపై తాము జీవించే విధంగా కొనసాగడానికి ప్రభుత్వం వివిధ కోర్సులో శిక్షణ ఇస్తుందని తెలిపారు. అనంత కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహి మొద్దిన్ నాయకులు సత్యం గౌడ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సరళ కుమారి, సుజాత, సంతోష, సుల్తానా, సంతోషిమాత, సునీత అంగన్వాడీలు అన్నపూర్ణ, అనురాధ , రాణి, తదితరులు పాల్గొన్నారు .



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-నర్సాపూర్ : ఎన్నో సంవత్సరాలుగా విద్య వ్యవస్థలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సిఆర్పి మండల అధ్యక్షుడు భైరవరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఈఓ కార్యాలయంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న తమను ప్రభుత్వం రెగ్యులర్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి విద్యాశాఖలో విలీనం చేయాలని వారు డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్నామని ఎన్నో సంవత్సరాల నుంచి వేచి చూస్తున్నా తమను ప్రభుత్వం గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తమను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలని వారు కోరారు. ఈ నెల 10 వరకు నిరవధిక సమ్మె 11 నుంచి పూర్తిస్థాయి సమ్మె చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో భైరవరెడ్డి, పాపయ్య , భార్గవి, విశ్వకాంత్, హరికృష్ణ, సుజాత, రూప, సుధాకర్ గౌడ్, గోపాల్, తదితరులు ఉన్నారు.

అడవి పంది దాడిలో వ్యక్తికి గాయాలు





నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని దండు కరుణాకర్ మంగళవారం తన వ్యవసాయ పొలంలోకి వరికి మందు చల్లడం కోసం పొలం దగ్గరకు వెళ్లాడు. పొలం దగ్గర చుట్టుముట్టు పొదలు ఉండటంతో ఒకేసారిగా పొదల నుంచి అడవి పంది వచ్చి కరుణాకర్‌పై దాడి చేసింది. వెంటనే కుటుంబీకులు అతన్ని చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం ఫారెస్ట్ అధికారులకు తెలుపడంతో ఫారెస్ట్ అధికారి రాము గాయపడిన కరుణాకర్‌ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని పంచనామా రాసుకొని వెళ్లారు. గాయపడిన కరుణాకర్‌ను ప్రభుత్వమే ఆదుకొని ఆర్థిక సహాయాన్ని అందించాలని కుటుంబీకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పన్న వెంకటస్వామి , దండు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
శనివారం | సెప్టెంబరు 09 2023 | www.navatelangana.com

ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేయడం సిగ్గుచేటు



నవతెలంగాణ-వర్గల్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంగారెడ్డిలో అర్ధరాత్రి సమయంలో రాష్ట్ర ప్లీనరీ సమావేశం సందర్భంగా జెండాలు కడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వంపై జరిగిన దాడిని ఖండిస్తూ వర్గల్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వర్గల్ మండల అధ్యక్షులు శివ కుమార్ మాట్లాడుతూ ఎబీవీపీ నాయకులు భౌతిక దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల పక్షాన ఉండడాన్ని ఎబీవీపీ కార్యకర్తలు ఓర్వలేక వ్యక్తిగత దాడులకు పాల్పడడం సరైంది కాదన్నారు, భౌతిక దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యకరమంలో నాయకులు సంపత్, వంశీ, ఆనంద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

ప్రతిభ చాటిన శ్రీవాణి టెక్నో స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

ఎల్ఐసి 76 వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో శ్రీవాణి టెక్నో స్కూల్ విద్యార్థులు వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి జి.హిమవర్ధన్ (8వ తరగతి), జి.లాస్య (7 వ తరగతి) చిత్రలేఖనం(మొదటి బహుమతి), టి. శ్రీమయి చిత్రలేఖనం(5వ తరగతి)3 వ బహుమతి గెలుచుకున్నారని పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, వారి యొక్క కళా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ పోటీలు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ, ఎఫ్డీసీ చైర్మన్



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని వరదరాజ్ పూర్ మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్, మండల కో-ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహెర నరేష్, కుమారుడు లక్కాకుల అఖిల్ రాజ్-ఉష, వివాహము శామీర్ పేట మండలంలోని అంతాయిపల్లిలో గల ఎస్.ఎస్.ఆర్.పుష్ప కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ డా. వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు,వేరు,వేరుగా హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివహనికి హజరైె వారిలో మాజీ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి, మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య,సర్పంచుల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు అప్పాల ప్రవీణ్, ఎంపీటీసి ఫోరం మండలాద్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్, సర్పంచులు ఆశోక్, అప్పాల స్వరూప మల్లేశం, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, వంటి మామిడి మార్కెట్ కమిటి డైరెక్టర్లు బబ్బూరి రాందాస్ గౌడ్, తిరుపతి నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ దుబ్బాక యాదగిరి, మాజీ సర్పంచ్ వైకుంఠం, తదితరులున్నారు.

అమ్మవారిని దర్శించుకున్న చైర్‌పర్సన్ దంపతులు



నవతెలంగాణ-చేర్యాల

బండ్ల బోనాల పండుగ సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని మహంకాళి దేవాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు అంకుగారి స్వరూప-శ్రీధర్ రెడ్డి మహంకాళి అమ్మవారిని దర్శించుకొని బోనం సమర్పించారు.

రాములపల్లిలో అనుమానాస్పదంగా మేకల మృతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని రాములపల్లి గ్రామంలో మర్రి ఓదెలుకు చెందిన 15 మేకలు శుక్రవారం అనుమానస్పదంగా మృతి చెందాయి. ఓదెలు ఉదయాన్నే మేత కోసం మేకలను తీసుకెళ్ళాడు. మధ్యాహ్నం సమయంలో మేస్తున్న 15 మేకలు మృత్యువాత పడ్డాయి. 10 మేకల పరిస్థితి విషమంగా ఉందని ఓదెలు ఆవేదన వ్యక్తం చేశాడు. జీవనాధారమైన మేకలు మృతి చెందడం కుటుంబం రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. మేకలమృతితో రూ. 3లక్షల వరకు నష్టం వాటిల్లినట్టు తెలిపారు. మేకల మృతిపై అధికారులు పూర్తి విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో శుక్రవారం సర్పంచ్ ఎర్రబెల్లి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో వెటర్నరీ డాక్టర్లు డాక్టర్ పి. విజయ సారధి, కే. మనోహర్ రావు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెలను పంపిణీ చేశారు. 32 మంది లబ్ధిదారులకు రూ.31.50 లక్షల విలువ గల 504 గొర్రెలను రెండు విడతలలో పంపిణీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రె కాపరులు, కుర్మ సంఘం అధ్యక్షుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కురుమలు సీఎం కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనపూర్ క్లస్టర్‌కు గోపాలమిత్ర మంజూరు

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం ఘనపూర్ క్లస్టర్ కు గోపాలమిత్ర పోస్టు మంజూరైనట్లు పశుగణాభివృద్ధి సంఘం జిల్లా కార్యనిర్వహణ అధికారి డాక్టర్ కొండల్ రెడ్డి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 15న సాయంత్రం లోగా సిద్దిపేట జిల్లా పశుగణాభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గోపాలమిత్ర ఎంపికకు అభ్యర్థులు కనీసం 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. గోపాలమిత్ర క్లస్టర్ కు ఎంపికైన అభ్యర్థి క్లస్టర్ పరిధిలోని ఘనపూర్, కొండరాజు పల్లి, అక్కెనపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థి అయి ఉండాలన్నారు.

వివహనికి హాజరైన ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలోని అంగడి కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములుగౌడ్ అన్న కూతురు భార్గవి వివాహానికి ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల శ్రీనివాస్ రెడ్డి ,రేగొండ, తదితరులున్నారు.

పేదింటి వధువుకు పుస్తె మట్టెల అందజేత



నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని వెలికట్ట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయిన దొమ్మాట బాలయ్య అలియాస్ మూత బాలయ్య కూతురు వివాహానికి స్థానిక సర్పంచ్ అమ్ముల రమేష్ బాబు పుస్తె మట్టెలు అందజేశారు కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కొండపాక

కొండపాక గ్రామానికి చెందిన మహిళ చెక్క నరసవ్వ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ ఆ కుటుంబానికి అండగా నిలిచి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

11న చేపట్టే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయూలో చేరిన అంగన్వాడీ టీచర్లు
- జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్





నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అంగన్ వాడి టీచర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 11 నుంచి చేపట్టే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం పద్మ కోరారు. శుక్రవారం హుస్నాబాద్ మండల కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయంలో నిరవధిక సమ్మె నోటీసును సీడీపీఓ జయకు అందించారు. అనంతరం అంగన్ వాడి టీచర్ లు వనజ, కనక లక్ష్మి, తిరుమల, స్వరూప, లలిత, ఇందిరా, శ్రీమతి, భాగ్యలక్ష్మిని సీఐటీయూ కండువా కప్పి సీఐటీయూలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పే స్కేలు, ఉద్యోగ భద్రత, తదితర అంశాలను సీఎం కేసీఆర్ విస్మరించారన్నారు .కేవలం టీచర్ అనే తోక తగిలించి అంగన్వాడి టీచర్లతో అనేక పనులు చేసుకుంటూ వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదన్నారు. కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాల్సింది ఉండగా, కేవలం రూ .13650/- మాత్రమే ఇస్తున్నారన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్‌ని టీచర్స్ కి రూ.10 లక్షలు ఆయా కి 5 లక్షలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న టీఏడీఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న నిరోధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

భవిష్యత్తు అంతా మేధో సంపత్తి హక్కులదే

- ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. నీరజ ప్రభాకర్



నవతెలంగాణ-ములుగు

భవిష్యత్తులో ప్రతి అంశంలో మేధో సంపత్తి హక్కుల ప్రమేయం ఉంటుందని, కాబట్టి పరిశోధకులు, ప్రొఫెసర్లు మేధో సంపత్తి హక్కుల పరిరక్షణకు సంసిద్ధం కావాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ శ్రీమతి బి. నీరజ ప్రభాకర్ అన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఉద్యాన విశ్వవిద్యాలయం-మేధో సంపత్తి హక్కుల విభాగం సంయుక్తంగా "తెలంగాణ రాష్ట్రంలో ఉద్యాన పంటల వాణిజ్య పంథాలో మేధో సంపత్తి హక్కుల పాత్ర" పై నిర్వహించిన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఉద్యాన రంగంలో సైతం మేధో సంపత్తి హక్కులకు చాలా ప్రాధాన్యం ఉన్నదని, భవిష్యత్తులో రైతులకు, పంటలకు లాభాలు తెచ్చి పెట్టేలా మేధో సంపత్తి హక్కులను మార్చుకోవాలని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భౌగోళిక గుర్తింపునకు అర్హత ఉన్న పలు ఉద్యాన పంటలపై సర్వేలు, పరిశోధనలు నిర్వహిస్తున్నామని, గణాంకాలు సేకరిస్తున్నామన్నారు. త్వరలోనే వాటికి భౌగోళిక గుర్తింపు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేస్తామని చెప్పారు. విద్యార్థులు చేపట్టిన పరిశోధనలో మేధోసంపత్తి హక్కులు పరిరక్షించేందుకు అవకాశాలుంటే వెంటనే రిజిస్ట్రేషన్ చేసేందుకు సిద్ధం కావాలని వైస్ ఛాన్సలర్ డాక్టర్ నీరజ ప్రభాకర్ కోరారు. భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తుల ద్వారా 20 నుంచి 30% అధిక ధరను రైతులు పొందుతున్నట్టు ప్రముఖ అడ్వకేట్, రిజుల్యూట్ ఫర్ ఐపీ, లీగల్ హెడ్ సుభజిత్ సాహా అన్నారు. ఉద్యాన పంటల్లో భౌగోళిక గుర్తింపులు, కాపీరైట్ ల పై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. పెన్సిల్ దగ్గర నుంచి స్పేస్ షిప్ వరకు నావాల్టి, ఇన్వెంటివ్ స్టెప్, ఇండస్ట్రియల్ అప్లికేషన్ ఉంటే, పేటెంట్‌గా గుర్తింపు పొందవచ్చు అని తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ పేటెంట్ ఏజెంట్ డాక్టర్ రాధిక వంగాల పేర్కొన్నారు. పేటెంట్ అంటే ఏమిటి? పేటెంట్ గా గుర్తింపు పొందాలంటే కావాల్సిన కనీస అర్హతలు? పేటెంటింగ్ విధానం, పేటెంట్ వచ్చిన తర్వాత ఎలా పరిరక్షించుకోవాలి అనే అంశాల పైన ఆమె ఉపన్యాసం చేశారు. మేధో సంపత్తి హక్కుల సంఖ్య ఒక సంస్థ యొక్క ఘనతనానికి కొలమానంగా పరిగణించబడతాయని వర్సిటీ డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ అడపా కిరణ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో పీజీ డీన్ డా. ఎం రాజశేఖర్, వర్సిటి మేధాసంపత్తి హక్కుల పరిరక్షణ విభాగం నోడల్ ఆఫీసర్ డాక్టర్ పిడిగం సైదయ్య, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యాలు అందించడం ప్రభుత్వం బాధ్యతగా గుర్తించాలి

- బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి ధనసిరి ప్రకాశ్



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థులకు విద్యా సామర్థ్యాలు అందించడం ప్రభుత్వం చట్టబద్ధ బాధ్యతగా గుర్తించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి ధనసిరి ప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో డీబీఎఫ్, బాలలహక్కుల పరిరక్షణ వేదికల అధ్వర్యంలో విద్యా సామర్ధాలను అందించాలని ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరంపు పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రం 479.9 పాయింట్లు సాధించి కేంద్ర పాలిత ప్రాంతాలలో కలిపి దేశంలోని 36 రాష్ట్రాలలో 31 వ స్థానంలో నిలిచి కింది నుంచి ఆరో స్థానంలో నిలిచిందన్నారు. బడికి పోతున్న పిల్లలకు తరగతి వారిగా విద్యా సామర్థ్యాలు లేక చదువలేకపోతున్నారన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే మరింత అసమానతలు పెరిగిపోతాయన్నారు. విశ్రాంత అధ్యాపకులు పాపయ్య మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వంతో చర్చలు జరపాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ విద్యపై ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. ఎస్సీ ఉపకులాల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి వెంకటేశం మాట్లాడుతూ బడి మనది అనే ఉద్యమం ప్రజల నుంచి నిర్మించాలన్నారు. పియంసి జిల్లా కన్వీనర్ రాజలింగం మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాల యజమాన్య కమిటి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. పీడిఎస్‌యు రాష్ట్ర నాయకులు సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యకు కేవలం మూడు శాతం మాత్రమే కేటాయించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో స్వార్డ్ సంస్థ ప్రతినిధి సూర్యప్రభ, డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, రాష్ట కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, రాష్ట నాయకులు ముత్యాల భూపాల్, జిల్లా అధ్యక్షుడు బి.వినయ్, ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, సిసిసి నాయకులు శ్వేత, సూజాత, యండిఎస్ ఎస్ జిల్లా అధ్యక్షుడు పి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న



నవతెలంగాణ-దౌల్తాబాద్:

తల్లిదండ్రులను కోల్పోయి సర్వం నిర్వాసితులైన పిల్లలను మానవత్వాలను ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయడంలో ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని స్థానిక సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్ అన్నారు . శుక్రవారం మండల పరిధిలోని ఇంద్రుప్రియల గ్రామంలో అనాధలైన పిల్లలను అక్కున చేర్చుకున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దొడ్డి యాదయ్య కుటుంబానికి అన్ని విధాలుగా ఉన్నామని ముందుకు వచ్చిన వారికి ఇంద్రుప్రియల గ్రామపక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపామన్నారు. జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఇందుప్రియాల్‌లో విద్యను అభ్యసిస్తున్న దొడ్డి శిరీష, 8వ తరగతి, ప్రాథమిక పాఠశాలలో దొడ్డి.శ్రావణి,4వ తరగతి, దొడ్డి రిషిక 2వ తరగతి చిన్నారుల తండ్రి దొడ్డి.యాదగిరి అనారోగ్యంతో మరణించాడు. గతంలోనే తల్లి 2021లో మరణించడంతో పిల్లల యోగక్షేమాలు పూర్తిగా నానమ్మ చూసుకునేది. తల్లిని కోల్పోయిన సంవత్సర కాలానికి నానమ్మ మరణించడం జరిగింది. ఆ రోజు నుంచి చిన్నారుల ఆలన పాలన పూర్తిగా యాదయ్య చూసుకునేవారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యాదయ్య మృతి చెందిన విషయం విధితమే. కుటుంబ సభ్యుల మరణంతో అనాధలుగా మారిన చిన్నారులను ఆదుకోవాలనే మానవతా దృక్పథంతో ఉపాధ్యాయ బంధం వారి మిత్రబృందానికి ప్రత్యేకతలు తెలిపారు. స్నేహితుల నుంచి విరాళాల ద్వారా రూ.166000 లను సేకరించడం జరిగింది, గ్రామస్తుల నుంచి రూ.60000 లను మొత్తం గా రూ.2,26,000లు సేకరించడం జరిగిందన్నారు. ఈ నగదును పోస్ట్ ఆఫీస్‌లో చిన్నారుల పేర్ల మీద డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి చిన్నారుల తరపున ఉపాధ్యాయ బృందం తరపున, గ్రామస్తుల తరపున ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

- అటవీ కళాశాల పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండలం కేంద్రంలోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్.సి.ఆర్.ఐ) ఎన్ఎస్-ఎస్ విభాగం ఆధ్వర్యంలో అచ్చాయిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఒకటో తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులకు విద్య యొక్క గొప్పదనాన్ని వివరించారు. ఓరిగమి నేర్పించారు. పోషకాహార ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యతో పాటు ఆరోగ్యంగా ఉండడం కోసం మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎస్. శ్రీనిధి మాట్లాడుతూ "మానవ వికాసంలో విద్య యొక్క ప్రాముఖ్యత వెలకట్టలేనిది. విద్య ద్వారానే ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులు సంభవిస్తాయన్నారు. విద్య ద్వారానే అనాగరిక సమాజం నుంచి నాగరికత కలిగిన ఆధునిక సమాజంగా పరివర్తన చెందాము కాబట్టి నేటి సమాజంలో అందరూ అక్షరాస్యులుగా మారాలన్నారు. ప్రతి తల్లి దండ్రులు తమ పిల్లల్ని తప్పకుండా బడికి పంపించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని విద్యావంతులై సమాజం కోసం పాటుపడాలన్నారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు, ఎఫ్సీఆర్ఐ బీఎస్సీ ఫారెస్ట్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

మాతృమూర్తులు ఆరోగ్యంగా ఉంటేనే శిశువు సురక్షితం

- ఐసీడీఎస్ అధికారి చంద్రకళ



నవతెలంగాణ-దౌల్తాబాద్

పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఇందుప్రియాల్ సెక్టార్ పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో శుక్రవారం రైతు వేదికలో పోషణ మాసం కార్యక్రమం నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన దుబ్బాక ప్రాజెక్టు అధికారి చంద్రకళ గర్భిణలకు, బాలింతలకు, కిశోర బాలికలను పాఠశాల విద్యార్థులకు పోషకాహార విలువలపై అవహగాహన కల్పించారు. సరైన పోషణ, ఆరోగ్య తెలంగాణ పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదనే నినాదం దుబ్బాక ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో ప్రతి లబ్ధిదారులకు పోషక ఆహారం అందిస్తూ, వాటి విలువలపైన అవగాహన కల్పిస్తున్నారు. గర్భిణీ మొదటి రోజు నుంచి 1000 రోజుల వరకు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి నెల తల్లి, బిడ్డల బరువులు, ఎత్తులు తూచి పోషకాహార లోపం ఉన్న పిల్లలకి, వైద్యధికారుల సూచన మేరకు అదనపు పోషక ఆహారం అందించి సాధారణ స్థితికి తేవడంలో అంగన్వాడీలు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రోగ్రాం చివరలో పోషణ ప్రతిజ్ఞ కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి చిన్నారులు పాఠశాల విద్యార్థులు పోషకాహార ప్రత్యేకతను వివరిస్తూ నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ దౌల్తాబాద్ తహసీల్దార్ దండు సుజాత, ఇందుప్రియల్ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ కిరణ్, గ్రామ సర్పంచ్ భాగ్య, ఎంపీటీసీ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి నరేష్, పోషన్ అభియాన్ సిబ్బంది జిల్లా కోఆర్డినేటర్ వెంకట ప్రసాద్, దుబ్బాక బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, సెక్టార్ సూపర్వైజర్ గిరిజ, ఏఎన్ఎం మార్త, ఆశలు రాణి, కృష్ణవేణి, గర్భిణీలు బాలింతలు పిల్లలు గ్రామ పాఠశాల విద్యార్థినిలు, ఇందుప్రియల్ సెక్టార్ అంగన్వాడీ ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై బెల్టు, ప్యాడ్స్ పంపిణీ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందె విజయ్ పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రం ఆరో వార్డులో గల గట్టుతోట ప్రాథమిక పాఠశాలలో అందె విజయ్ అందజేసిన టై,బెల్టుల తోపాటు పరీక్ష ప్యాడ్స్‌ను ఆ వార్డు కౌన్సిలర్ యాట కనకమ్మ-యాదగిరి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వంగ విజయ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కౌన్సిలర్ కనకమ్మ మాట్లాడుతూ గట్టుతోట పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానే, దాతల సహకారం ఉన్నట్లయితే పాఠశాల మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ యాట లింగయ్య, ఉపాధ్యాయులు కొడివల్లి ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

నేడు రూ.లక్ష సాయం చెక్కుల పంపిణీ



నవతెలంగాణ -దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తిదారులకు ప్రకటించిన రూ.1 లక్ష సాయం చెక్కులు దుబ్బాక నియోజకవర్గ పరిధిలో అర్హులైన వారికి శనివారం ఉదయం 9 గంటలకు దుబ్బాక పట్టణ కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో పంపిణీ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,కౌన్సిల్ సభ్యులు, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతి నిధులు హాజరవుతున్నట్లు చెప్పారు.

విద్యార్థులకు పలకలు, పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు .తప్పులు లేకుండా చదివే వారికి,.బొమ్మను చూసి మాటాడడం, .డ్రాయింగ్ కాంపిటీషన్ , వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచినవిద్యార్థులు అందరికీ మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడో బహుమతిని ప్రతి తరగతి నుండి ఇవ్వడం జరిగింది. స్టీల్ గ్లాసులు, పౌచులు,పలకలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంగీత,మయూరి, శాంతా, భూపాల్ రెడ్డి మరియు లైబ్రరీ కోఆర్డినేటర్ సునీత పాల్గొన్నారు.

ఫ్రైడే.. డ్రైడే



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలో 5వ వార్డులో మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వార్డు కౌన్సిలర్ వినోద్ గౌడ్‌లు ఫ్రై డే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా దోమలు, ఈగలు వలన మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, అందువలన ఇంట్లోని పూల కుండీలు, హౌజ్, టైర్‌లలో గాని పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని వారు ప్రజలకు సూచించారు. వార్డులో పర్యటిస్తూ గృహ అవసాల వద్ద ఖాళీ స్థలలో నిల్వ ఉన్న వర్షపు నీటిలో మలాథిన్ పిచికారి చేపించారు. ఇళ్లలో గల పాత డ్రమ్ము లో నిల్వ ఉన్న నీరు, పూల కుండీలలో నీరు తొలగింపచేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మాధవి, ఆశ వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసిన ఏబీవీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ- గజ్వేల్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా సంగారెడ్డి లో అర్ధరాత్రి సమయంలో సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పైన కరీంనగర్ జిల్లా నాయకత్వం పై దాడిని ఖండిస్తూ గజ్వేల్ పట్టణ కేంద్రం లో దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం గజ్వేల్ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ ఎబివిపి నాయకులు భౌతిక దాడులకు తెగపడి రౌడీలగా వ్యవహరిస్తున్నారు. ఈ దేశంలో శాస్త్రీయమైన విద్యా విధానం విద్యార్థులకు అందాలని పోరాడుతున్న ఎస్ ఎఫ్ ఐ సంఘ నాయకుల పై భౌతిక దాడులకు ఏ బివిపి దాడులను ప్రజాస్వామ్య వాదులు, అభ్యుదయ వాదులు ఖండించాలని కోరారు. నిత్యం విద్యార్థుల సమస్యల పై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థుల వద్ద మన్ననలు పొందుతూ ఉంటే ఓర్వలేక వ్యక్తిగత దాడులకు తెగబడుతున్నరని అన్నారు. భౌతిక దాడికి పాల్పడిన వారి పై కేసులు నమోదు చేసి కటినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు ప్రణయ్, ప్రవీణ్, భారత్, విష్ణు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని ముడుపు



నవతెలంగాణ-చేర్యాల

ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి, జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి మూడోసారి ఎమ్మెల్యే కావాలని మొక్కుతూ చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న ఉప్పలమ్మ గుడిలో ఉప్పలమ్మ కు ముడుపు కట్టారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి,చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప-శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి గ్యాదరి పరమేశ్వర్,మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు శనిగరం సత్యనారాయణ,నల్లగొప్పుల రాములు, మైక ఉమామహేశ్వర్, బుట్టి ఆగమల్లు,తాటికొండ సదానందం,జిల్లా మహేందర్ రెడ్డి, భామండ్లపల్లి రాజు,వంగ రామరాజు,భీమరాజు,మెరుగు కృష్ణ, జిల్లా రాజేశం,బాశెట్టి బుచ్చి రాములు, పులిగిల్ల పూర్ణచందర్, బచ్చన్నపేట పిఏసీఎస్ చైర్మన్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ ఇప్పుడు పడుతున్న వర్షాలకు పత్తి పంటలో పారా విల్ట్ అనే రుగ్మత మండలంలోని అనేక గ్రామాల్లో అక్కడక్కడ కనిపిస్తుందని మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు ఎక్కువ ఉండే పొలాల్లో అత్యంత వేగంగా పెరిగే ఈ పారా విల్ట్ అనేది ఒక భౌతిక రుగ్మత అని దీనివలన ఆకులు ఎండిపోవడం మరియు రంగు మారటం జరుగుతుందని తెలిపారు. ఈ తెగులు విస్తరించే కొలది ఆకులు రంగు కాంస్యం లేదా ఎరుపు రంగులోకి మరి రాలిపోవడం జరుగుతుంది. పారా విల్ట్ ను "సడెన్ విల్ట్" అని కూడా పిలుస్తారు. ఇది పొలంలో చెదురుమదురుగా కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది. ఇది ఒకే నమూనాలో పొలంలో కనిపించదు. దీని లక్షణాలను ఇతర తెగుళ్ల లక్షణాలకు పోలిక ఉండటం వలన రైతులకు అయోమయానికి గురిచేస్తుంది. ఎండిపోవడం మరియు రంగు మారిపోవడం దీని ముఖ్యమైన లక్షణాలు. ఆకులు రంగు కోల్పోవడం నుండి కాంస్య లేదా ఎర్రని రంగులోకి మారుతాయి. తరువాత కణజాలం నిర్జీవమవుతోంది. వేగంగా పెరిగే మొక్కలు మరియు అధికంగా పై ఆకులు మరియు అధిక మొత్తంలో పత్తి కాయలు ఉన్న మొక్కలలో ఈ రుగ్మత బాగా అధికంగా ప్రభావం చూపిస్తుంది. కాయలు మరియు ఆకులు ముందుగానే రాలిపోవడం కాయలు విచ్చుకుపోవడం జరగవచ్చు. మొక్క కోలుకోవచ్చు కానీ దిగుబడి మాత్రం తగ్గుతుంది.

నివారణ చర్యలు

పారావిల్ట్ ను నివారించడానికి ఎటువంటి పద్ధతి అందుబాటులో లేదు. కానీ మొక్కల వేళ్ళ చుట్టూ ఉన్న అధిక నీటిని మురుగు కాలువల ద్వారా తొలగించటంతో కొంతవరకు దీనిని నివారించవచ్చు. తర్వాత ఒక లీటర్ నీటిలో 15 గ్రాముల యూరియా, 15 గ్రాముల పొటాష్ (ఎమ్ ఓ పి) మరియు 2 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి ద్రావణాన్ని తయారుచేసి 100-150 లీటర్ల ద్రావణాన్ని వేళ్ళ దగ్గర దగ్గర పోయాలి. ఈ ద్రావణం మొక్క కు కావాల్సిన పోషకాలను తక్షణం అందిస్తుంది మరియు ఫంగస్ తెగుళ్లను రాకుండా నివారిస్తుంది.



తనపై అవిశ్వాస తీర్మానం పెట్టడం సిగ్గుమాలిన చర్య

- వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి తన స్థాయిని మరిచి ఎంపీపీ పదవి ఎవరి బిక్షతో వచ్చిందో తెలుసుకోకుండా తనపై అవిశ్వాస తీర్మానం పెట్టడం సిగ్గుచేటని వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రంలో విలేకరుల సమావేశం మద్దూరు దూల్మిట్ట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదిగిరిల అధ్యక్షతన ఏర్పాటు చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ మద్దూరు దూల్మిట్ట ఉమ్మడి మండలంలో 11 మంది ఎంపీటీసీలు ఉండగా ఆరుగురు సభ్యులతో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి తనపై అవిశ్వాసం పెట్టడం సిగ్గుమాలిన చర్య అని ఆమె అన్నారు అవిశ్వాసం పెట్టాడాలంటే ఎంతమంది ఉండాలో ఇంగిత జ్ఞానం లేకుండా ఆరుగురు సభ్యులతో అవిశ్వాసం పెట్టినట్లు పేపర్ ప్రకటనలు ఇచ్చుకోవడం సిగ్గుచేటని ఆమె మండిపడ్డారు దళిత బందులో ఎంతమంది దగ్గర డబ్బులు వసూలు చేశావో మండలంలో అందరికి తెలుసునని ఆమె అన్నారు దళిత బందులో వసూలు చేసిన ప్రతి పైసా వసూలు చేయిస్తానని ఆమె తెలిపారు వార్డు మెంబర్ గా గెలవని నిన్ను దూల్మిట్ట మండల ప్రజలు ఆదరించి ఎంపీటీసీగా గెలిపించి ఎంపీపీ చేశారని నిన్ను ఎంపీపీ చేసింది తన ఓటెనని ఆమె గుర్తు చేశారు ఎంపీపీగా నువ్వు రాజీనామా చేసి గెలిచే దమ్ముందా అని సవాల్ విసిరారు తన ఊర్లో ఎంపీటీసీగా గెలిచే దమ్ము తనకు ఉందని ఆమె తెలిపారు, అధిష్టానం ఎవరికి టికెట్ కేటాయిస్తే వారికి పనిచేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచులు జీడి కంటి సుదర్శన్, సుందరగిరి స్రవంతి పరిసరాములు గౌడ్, దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బర్మా రాజ మల్లయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు కర్రె అరుణ, పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్లు మేక మల్లేశం, అంజయ్య, మల్లేశ,మోహన్ రెడ్డి, దేవదాసు,కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు కాసర్ల కనకరాజు, బిఆర్ఎస్ మండల గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

ఐక్యతతోనే గౌడ కులస్తుల అభివృద్ధి

నవతెలంగాణ-నంగునూరు



ఐక్యత తోనే గీత కార్మికుల అభివృద్ధి సాధ్యమవుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్ అన్నారు. ఈనెల 10న సిద్దిపేట లోని మహా రేణుక ఎల్లమ్మ దేవి గౌడ కల్యాణ మండపం మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం, గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జన సమీకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంగునూరు మండలం నర్మెట్ట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10న సిద్దిపేటలో గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వానికి గీతా కార్మికులు చెల్లించే అనేక రకాల పన్నులను రద్దు చేసిందని తెలిపారు. వివిధ గ్రామాల్లో కమ్యూనిటీ భవన నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. వైన్ షాప్ టెండర్ల లో సైతం గీత కార్మికులకు రిజర్వేషన్ అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. గీత కార్మికులు అన్ని రంగాల్లో రాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గౌడ ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున గీత కార్మికుల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నంగునూరు నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కొల మహేందర్ గౌడ్,మండల గౌడ సంఘం నాయకులు రంగు రాజు గౌడ్, గ్రామ గౌడ సంఘము అధ్యక్షులు ఉప్పలయ్య గౌడ్,మహేందర్ గౌడ్ ,చంద్రం గౌడ్,రాములు గౌడ్,సత్తయ్య గౌడ్, పోచయ్య గౌడ్,ఆకుల రాజు గౌడ్, దశరతం గౌడ్, వేణు గౌడ్,విజయ్ గౌడ్, పరశురాంలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలి

- ప్రతినెలా రూ.26 వేల వేతనం ఇవ్వాలి
- సిఐటియు మండల కార్యదర్శి ఎల్లం



నవతెలంగాణ-మిరుదొడ్డి

అంగన్వాడి ఉద్యోగులకు పర్మినెంట్ చేసి ప్రతి నెల 26 వేల రూపాయలను అందించాలని అక్బర్ పేట బొంపల్లి మండల కార్యదర్శి ఎల్లం అన్నారు .శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఎండాకాలంలో అంగన్వాడి పాఠశాలకు సెలవులు ప్రకటించాలని అన్నారు. సీనియర్ అంగన్వాడి ఉపాధ్యాయులకు ఉన్నత ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. గ్రామాల్లో అంగన్వాడి భవనాలు ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు అంగన్వాడీలకు బిఎల్ఓ డ్యూటీలను రద్దుచేసి అంగన్వాడికి సంబంధించిన పనులను నిర్వహించేలా ప్రభుత్వం చేయాలన్నారు. వారికి ప్రమాదవశాత్తు ఎవరికైనా మరణిస్తే వారికి ఐదు లక్షల బీమాను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులతో పాటు అంగన్వాడి ఉపాధ్యాయులు బాలలక్ష్మి, భూలక్ష్మి, చందన, జయమ్మ బుజ్జమ్మ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రాంతీయ భాషకు పట్టంగట్టిన వైతాళికుడు కాళోజీ

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రజాకవి, రచయిత, ఉద్యమకారుడు, నిత్య చైతన్యశీలి, జీవితమే ఉద్యమంగా - ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ వైతాళికుడు కాళోజీ.. పాలకుల, ప్రజా వ్యతిరేక విధానాలను, సమాజంలో అసమానతలను నిలదీసిన నిరంతర కార్యశీలి. తనకోసం కాకుండా ఇతరుల బాగోగులకోసం పోరాడేతత్వం గల సామాజిక స్పృహ కలిగిన ప్రజాకవి. ఏ భాషా సాహిత్యాలైనా ఆ ప్రాంత జీవన స్థితిగతులను, చారిత్రక ప్రాధాన్యతలను వ్యక్తపరిచే అమూల్య సాధనాలు.ఆ క్రమంలోనే తెలంగాణ నేల ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత సాహిత్యానికే దక్కుతుంది.రచనకు భాష ప్రాణాధారం. ఆ భాషా శైలి జన వ్యవహారానికి దగ్గరగా ఉంటే ఆ రచన దేదీప్యమానమవుతుంది. అందుకే కాళోజి 'బడి పలుకుల భాష కాదు,పలుకుబడుల భాష' కావాలని నొక్కి చెప్పాడు. అందుకే కాలోజీని తెలంగాణ భాషా సాంస్కృతికి ప్రతీకగా చెపుతారు. ఇతను వివక్ష ఎక్కడున్నా వ్యతిరేకించాడు, మంచి ఎక్కడున్నా స్వాగతించాడు. అన్యాయం,అణిచివేతలపై తిరుగబడ్డాడు తెలంగాణ పక్షాననిలిచి తాడిత-పీడిత ప్రజల గుండెల్లో కొలువైన కవి ఆయన మాటల్లో చేతల్లో,ఆలోచనల్లో, ఆవేదనలో, వేషభాషల్లో,తెలంగాణ స్వరూప స్వభావలను సంపూర్ణగా దర్శింపజేసిన తెలంగాణ ప్రాంతీయ కవి కాళోజి. అయన చేసిన భాషా కృషిని తెలంగాణ ప్రభుత్వం గుర్తించి ఆయన జయంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న తెలం గాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.



- బామండ్ల రాజు,
జూనియర్ లెక్చరర్, గుర్రాలగొంది. 9966669313.

పలుకుబడుల భాషకు ఊపిరి కాళోజీ

అన్యాయాన్ని ప్రతిఘటిస్తూ, ఉద్యమాలలో ధైర్యంగా పాల్గొంటూ, అన్యాయాక్రమాలను ధిక్కరించడానికా గేయమో, పాటనో,కవితనో వ్రాసి అక్రమాలనెదిరించిన మూడక్షరాల శరము "కాళోజీ". 1914 బీజాపూర్ జిల్లా రట్టహళ్ళి గ్రామంలో సెప్టెంబర్ 9 న జన్మించిన కాళోజీ ఇంటిపేరు కాలే-జీ వాడుకలో కాళోజీగా మారింది. పసిప్రాయంలో"సాయారం" గ్రామంలో నివసించి మరల తెలంగాణా "కారేపల్లి గ్రామంలో నివాసమున్న కాళోజీ జీవితం 1917 నుండి వరంగల్ తోనే ముడిపడింది. ప్లీడరు పరీక్ష పాసైన కాళోజీ ప్రజా కోర్టులోనే ప్రజల పక్షాన ప్రాక్టీసు చేసినాడు. ఆనాటి నిజాం పాలనకు'దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాటం సలుపగా ఎన్నోసార్లు నిజాం ప్రభుత్వం కాళోజీని వరంగల్ నుండి బహిష్కరించినా తుపాకి గుండ్లకు వెరువక యెదురు నిలిచి పోరాడిన ధీరుడు కాళోజీ. అన్యాయం ఎక్కడున్నా అక్కడ నేనున్నానంటు బీద ప్రజల పక్షాన నిలిచిన కాళోజీ తన సాహిత్య వస్తువుగా వారినే ఎంచుకున్నారు. వారినుద్దేశించి 'అన్నపురాసులు వొకచోట- ఆకలి మంటలు వొకచోట కమ్మని చకిలాలొకచోట- గట్టిదవడ లింకొక చోట' అంటూ అసమానతలను తనకవిత ద్వారా వినిపిస్తూ నాటి సామాజిక వ్యత్యాసాలను సులభంగా వ్యక్తీకరించాడు. కాళోజీ బతుకంతా రాజకీయ, సామాజిక సాహిత్య ఉద్యమాలతోనే ముడిపడింది. తన చరిత్రలేని తెలంగాణ చరిత్ర లేదంటే అతిశయోక్తి కాదు. ప్రజల గోడును తనగోడుగా "నాగొడవ"లో వారి ఆవేదన వ్యక్తంచేస్తూ, 'అవనిపై జరిగేటి అవకతవకలజూసి ఎందుకో నాహృదిని ఇన్ని ఆవేదనలు' అంటూనే 'పరుల కష్టాలతో పనియేమి మాకనెడి అన్యుల జూచైన హాయిగా మనలేను' అంటాడు. అలా చూస్తూ ఊరుకునే వాళ్ళనుద్దేశించి నేనట్లా 'దేవునిలా సాక్షీభూతున్నిగాను సాక్షాత్తు మానవున్ని' అని పరుల కష్టాలలో పాలుపంచుకుంటూ అక్రమాలను నిలదీసేవాడు. రక్షించవలసినవారే భక్షకులైతే వారి పతనం తప్పదంటూ "బూజు పట్టిన రాజ్యభారం మోయజాలక జానపదులు రోచుచుండె దేశమేలే రాజు రోజులు నిండినట్లే" అంటాడు. దేశానికి భుక్తినిడె" రైతేరాజు" అంటూ "కర్షకుని కర్రు కదిలినన్నాళ్ళే బతుకు" అని కర్షకులే లేకపోతే ఏ వర్గం బతకదంటాడు. 1944 జనగామ, నల్గొండలో జరిగిన అన్యాయాల గురించి నాజీల పాలనను వ్యతిరేకిస్తూ "నవయుగంబున నాజీవృత్తుల నగ్నునృత్యమింకెన్నాళ్ళు శాంతిభద్రతలపేర దుష్టతను సమర్థించుటింకెన్నాళ్ళు' అని నాజీల పాలనను నిరసించాడు. తన కవిత్వం మొత్తం సామాన్యుని జీవితంతోనే ముడిపడడమేగాక ,సామాన్యునితో మాట్లాడినట్టుగా కవితలు వ్రాయడం అతని ప్రత్యేకత. కవి ఏది రాసినా అది సామాన్యుడిని కూడ స్పృశించాలనేది తననైజం. అందుకే "పలుకుబడుల భాషగావాలి-బడిపలుకులభాషకాదు" అంటాడు. ప్రభుత్వం ఏ ప్రయోజనాలందించినా అవిసామాన్యుడి దాకా చేరాలని అప్పుడే సమాజం బాగుపడుతుందంటూ "పండించు ప్రాణాలు పస్తుపడ్డాక పాడురాజ్యం కాపాడుకుంటేయేమి" అని ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. కాళోజీమీద వేమన సాహిత్య ప్రభావంకూడావుంది .తన సాహిత్యంలో కూడా సామెతలను విరివిగా ఉపయోగించేవాడు "సాగిపోవుటె బతుకు- ఆగిపోవుటె చావు బ్రతుకు పోరాటము- విడువకారాటము" ఇలా కాళోజీ గురించి ఎంత చెప్పినా వొడువని ముచ్చటే కాళోజీ మూడక్షరాల గ్రంథం ప్రజలగుండెల్లో నిలిచిన కాళోజీ "ప్రజాకవి". అంతటి మహోన్నతుడి త్యాగానికి గుర్తుగా తెలం గాణ ప్రభుత్వం కాళోజీ పేరిట పురస్కారాన్ని ప్రతీయేటా యివ్వడమే గాకుండా ,వరంగల్ వైద్య విశ్వవిద్యాలయానికి అతని పేరునుంచింది, తెలంగాణా గుండెలలో అమరుడైన కాళోజీకి యావత్ తెలంగాణ ఋణపడివుంది.



- అడ్డగూడి ఉమాదేవి, తెలుగు అధ్యాపకురాలు,
గురుకుల మహిళా డిగ్రీ కళాశాల,
చేర్యాల,సిద్దిపేట జిల్లా, సెల్ : 9908057980.

ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విద్యార్థులు కాళోజీ కవితలు, జీవితం, విద్యాభ్యాసం పైన పోస్టర్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వి. ఉమాశశి మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు కవితల్లో తెలంగాణ నుడికారము, మాండలికాలు, భాషా, యాస, సహజంగా ఒదిగిపోయిందని పేర్కొన్నారు. సినిమాల్లో తెలంగాణ యాసతో అనేక విజయాలు పొందుతున్నాయని చెప్పారు. తెలుగు భాష పై ఎంతో మక్కువ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. తెలుగు భాష తేటదనాన్ని ప్రతి విద్యార్థి ఎంతో శ్రద్ధగా ఆస్వాదిస్తారన్నారు. తెలుగు భాష గొప్పదనాన్ని, సాంప్రదాయాన్ని, రవీంద్రభారతిలో ప్రతి ఏట ఘనంగా నిర్వహిస్తారన్నారు. కాళోజీ కవితలను చదివి వినిపించారు.విద్యార్థినులు కాళోజీ కవితలను చదివారు. పోస్టర్ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ యం.మంజుల, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్. జి.అనిత, అధ్యాపకులు సి.హెచ్.ఉమారాణి, యం.దేవదాసు,అధ్యాపక బృందం, ఉన్నారు

లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్

డీడీలు కట్టిన గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ ప్రారంభించకపోతే గజ్వేల్ లో పెద్ద ఎత్తున గొల్ల కురుమలతో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామని మనోహర్ యాదవ్ అన్నారు. గజ్వేల్ ఏర్పాటుచేసిన సమావేశంలో.. బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గొర్రెల పంపిణీ జరగలే యాదవులు కోటీశ్వరులు కాలే కేసీఆర్ మాటలు చెప్పుడే చేతల్లో ప్రజలను ముంచుడే ఉందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా గొర్రెల పంపిణీ స్కీం తెర పైకి తెస్తున్న కేసీఆర్ ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీకి సంబంధించి ఆరుసార్లు ఆదేశాలిచ్చినా ఇంతవరకు అతిలేదు గతి లేదన్నారు. ఈ గొర్రెల స్కీమును కేవలం ఎన్నికల కోసమే వాడుకుంటూ గొల్ల కురుమలను ఊరిస్తూ హడావిడి చేస్తున్నారే తప్ప గొల్ల కురుమల పైన ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. 2017 లో తెచ్చిన ఈ పథకం మాకు చాలా ప్రతిష్టాత్మకమైంది అని చెప్పి అమలులోకి వస్తే శూన్యం గొల్ల కురుమలు అప్పులు తెచ్చి బంగారు వస్తువులు తాకట్టు పెట్టి మరి ఈ ప్రభుత్వానికి డీడీలు కట్టారన్నారు. అధికారుల నిర్లక్ష్యమా లేక ఈ రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనమా ఎందుకు ఇవ్వడం లేదన్నారు వెంటనే డీడీలు కట్టిన గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ ప్రారంభించాలి లేని పక్షంలో గజ్వేల్ లో పెద్ద ఎత్తున గొల్ల కురుమలతో ఈ రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాల అమలులో కూడా ఇదే నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. పలుచోట్ల ఈ పథకాల ఎరా చూపించి ప్రతిపక్షాలకు సంబంధించిన కార్యకర్తలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అని అన్నారు. ఈ బిఆర్ఎస్ నాయకులు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా కార్యదర్శి కూడిక్యాల రాములు, బిజెపి నాయకులు నత్తి శివ కుమార్, మన్నే శేఖర్, మఠం మహిపాల్ యాదవ్, రోహిత్ పాల్గొన్నారు.



చిన్నారి అమూల్యకు అండగా మంత్రి

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పల్లె రవి మౌనిక ల చిన్న కూతురు అమూల్య కు రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అండగా నిలిచారు. అమూల్యకు బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతుంది. వైద్య ఖర్చులకు సైతం భరించలేని పరిస్థితి ఆ కుటుంబానిది. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి స్పందించి తన ఓఎస్ డి శ్రీనివాస్ కు తగు చర్యల నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు. వైద్య ఖర్చులు పూర్తిగా ప్రభుత్వం భరిస్తుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. విషయం తెలవగానే మంత్రి ఆ కుటుంబానికి అండగా నిలవడంతో దుద్దెడ గ్రామ ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరావుపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామ సర్పంచ్ మహేందర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు,వరిబీజము, బీజకుట్టు, గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమమునకు గ్రామ సర్పంచ్ మహేందర్, గ్రామ ప్రజలు పాల్గొనడము జరిగింది. ఈ వైద్య శిబిరంలో మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ మందిని రెఫర్ చేశారు. మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేస్తారు. ఈ వైద్య శిబిర కార్యక్రమంలో డాక్టర్లు నాగేంద్ర ప్రసాద్, అఖిల, స్నేహ, నర్స్ అశ్మిత మార్కెటింగ్ సుధాకర్, నాగార్జున, నవీన్ పాల్గొన్నారు.

సిఎంరిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్కుక్



సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలా మారిందని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. శుక్రవారం మర్కుక్ గ్రామా నికి చెందిన మస్కూరి చిన్న యాదయ్యకు రూ. 60 వేలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాని ,బాబు ,వెంకటేష్ ,పుట్ట జహంగీర్, ప్రసాద్, శంకర్ ,తదితరులున్నారు.

దౌల్తాబాద్‌లో స్వచ్ఛందంగా బంద్

తెలంగాణ-దౌల్తాబాద్



ఒక మతాన్ని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు దౌల్తాబాద్ పట్టణంలో వ్యాపారస్తులు, దుకాణ సముదాయ యజమానులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. మండల పరిధిలోని హైమత్ నగర్ గ్రామానికి చెందిన యువకుడు గురువారం సోషల్ మీడియాలో ఒక మతాన్ని పత్రిక భాషలో వాడిని పదాచాలలతో తిట్టడంతో ఒకరోజు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఎస్సై చైతన్య కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఒక మతాని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే లేదని అన్నారు. సంఘటనకు పాల్పడ్డ వ్యక్తిని అదుపులో తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన విద్యార్థినికి సన్మానం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ కేంద్రం పెద్దమ్మగడ్డ లోని మండల ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుచున్న విద్యార్థిని జి.శృతి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ జిల్లా లో అడ్మిషన్ పొందడంతో శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఆ విద్యార్థినికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎలికట్టె అయిలయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలకు మంచి పేరు తెచ్చినట్లే అక్కడి పాఠశాల కు కూడా మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.వ్యాయామ ఉపాధ్యాయుడు ఎండీ. రఫత్ ఉమర్, ఉపాధ్యాయ బృందం చేసిన కృషిని అయిలయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు, అవార్డు గ్రహీత భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు శీర్ష, రాకేష్ రెడ్డి, గోవర్ధన్, రాజీవుద్దీన్ పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల భరోసా



నవతెలంగాణ-రాయపోల్: బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయం అందజేసి మనో ధైర్యం కల్పించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన అయ్యగల్ల సంతోష్ కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో అయ్యగళ్ల సంతోష్ చిన్న వయసులోనే అకాల మరణం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ఆసరాగా ఉండటానికి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నీరుడి నర్సింలు, నీరుడి నరేష్, బండ్ల స్వామి, అయ్యగల్ల నర్సింలు, అంకగళ్ల లక్ష్మణ్, వార్డు సభ్యులు శీను పాల్గొన్నారు

మండలంలో కాంగ్రెస్ బలోపేతం చేస్తాం

నవతెలంగాణ-మర్కుక్



గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి అన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో 2023లో గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. 'తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నాం. మర్కుక్ మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో స్పందన వస్తోంది. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తుంది. మండలంలో పలు సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కోట్లాది రూపాయల నిధులు మంజూరు అవుతున్నాయి. అధికార పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించుకుంటున్నారు' అని అన్నారు.



చింతప్రభాకర్ గెలుపే లక్ష్యంగా కృషి చేద్దాం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేటలో అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి చింత ప్రభాకర్ అని.. ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని పురపాలక సంఘం కోఆప్షన్ సభ్యులు కలీంపటేల్ అన్నారు. సదాశివపేట పట్టణానికి చెందిన ఫోర్ వీలర్ ఆటో డ్రైవర్ల సంఘం వారు కోఆప్షన్ సభ్యులు కలిం పటేల్ ఆధ్వర్యంలో చింత ప్రభాకర్ నివాస గృహంలో శుక్రవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు ప్రకటించారు. జరగనున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఫోర్ వీలర్ ఆటో సంఘం నాయకులు సభ్యులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుదూస్ కురాసి, జున్ను, ఆటో యూనియన్ అధ్యక్షులు మతిన్, అరుణ్ రషీద్, అబ్బు, వసీమక్రం, వహీద్ సలీం, ఆరిఫ్, హుస్సేన్, గౌస తదితరులు పాల్గొన్నారు

దామోదరది పాదయాత్ర కాదు.. జిమ్మిక్కుల యాత్ర

నవతెలంగాణ-మునిపల్లి



దామోదర రాజనర్సింహ పాదయాత్ర ఎవరికోసం.. ఎందుకోసం అని.. ఇది కేవలం జిమ్మిక్కుల యాత్ర మాత్రమేనని బీఆర్ఎస్ నాయకుడు కొనింటి ప్రవీణ్ గౌడ్ ఆరోపించారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మునిపల్లి మండలంలో దామోదర రాజనర్సింహ గురువారం మూడు కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిం చారు. ఆ పాదయాత్రను ఉద్దేశించి కొన్నింటి ప్రవీణ్ గౌడ్ ఇది మాట్లాడు తూ.. జిమ్మిక్కుల యాత్ర తప్పితే ప్రజలకు మేలు చేసేది కాదన్నారు. దామోదర్ రాజనర్సింహ ఎన్నికల ముందు ఓట్ల కోసం వచ్చే పొలిటికల్ టూరిస్ట్ లాంటి వాడు అని ఎద్దేవా చేశారు. స్వతంత్రం వచ్చి 76 ఏండ్లైనా, తెలంగాణ ఆవిర్భవించి 9 ఏండ్లైనా దామోదర్‌కి గుర్తుండవన్నారు. అందోల్ ప్రజల కోసం ప్రతిపక్ష పాత్రలో ప్రజల కోసం చేసిన ఉద్యమాలు పోరాటాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై నియో జకవర్గ అభివృద్ధి కోసం పాదయాత్రలు చేసి.. ప్రభుత్వంపై ఒత్తిడి చేసే విధంగా రాజకీయ కార్యచరణ ఉండాలి కానీ.. సోపుటప్ రాజకీయాలు చేస్తే ప్రజలు నమ్మరని విమర్శించారు. ప్రజా నాయకుడు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌నే మళ్లీ గెలిపించుకోవడానికి ఆందోల్ ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు.

నేడు ట్రస్మా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-జహీరాబాద్

ప్రయివేటు పాఠశాలల సమైక్య ట్రస్మా ఆధ్వర్యంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రయివేటు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు(శనివారం) సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ట్రస్మా అధ్యక్షులు కృష్ణారెడ్డి తెలిపారు. నేటి ఉదయం పది గంటల నుంచి పట్టణంలోని ఆర్ఎల్ఆర్ పాఠశాలలో ఈ కార్యక్రమం ప్రారంభమ వుతుం దన్నారు. ముఖ్య అతిథులుగా డీఈవో వెంకటే శ్వర్లు, డీఎస్పీ రఘు, ట్రస్టమా జిల్లా అధ్యక్షులు కే .దశరథ్ రెడ్డి, ఆర్డీవో జయప్రకాష్ రెడ్డి, ఎంఈఓ బసవరాజ్‌లు హాజరవుతున్నారన్నారు.



బాధిత కుటుంబాలకు మోహన్‌రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-రాయపోల్

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ఇటీవలే మృతి చెందిన అయ్యగాల సంతోష్ కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో బాధపడుతున్న ఎంపీటీసీ ప్రభాకర్ తండ్రి సత్తయ్యను బీఆర్ఎస్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. సంతోష్ మృతి చాలా బాధాకరమని.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే ఎంపీటీసీ ప్రభాకర్ తండ్రి అనారోగ్యంతో బాధపడు తుండగా పరామర్శించి.. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఆయనతోపాటు రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, సర్పంచ్ చంద్రశేఖర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, శ్రీనివాస్ చారి, బాసం నరసింహారెడ్డి, నర్సింగరావు, స్వామి, అయ్యంగాల రవి, శ్రీనివాస్, బండ్ల స్వామి, శీను, లక్ష్మణ్ ,నాగరాజు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



అంగన్వాడీ టీచర్లు, ఆయాల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11నుండి జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడి టీచర్లకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు పటాన్‌చెరు తహసీల్దార్ భాస్కర్‌కు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాలని.. లేని యెడల ఈనెల 11నుండి రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపడతామని రాష్ట్ర ప్రభుత్వంను హెచ్చరించారు. జిల్లాలో పటాన్‌చెరువు, సదాశివపేట, జహీరాబాద్, జోగిపేట, నారాయణ్‌ఖేడ్‌లలోని అంగన్వాడీ ప్రాజెక్ట్ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు కలిపి 6 వేల మంది వున్నారన్నారు. గత 30,40 ఏండ్లుగా పని చేస్తున్నా.. కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి చెల్లించాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలన్నారు. పటాన్‌చెరు ప్రాజెక్ట్ టీచర్లు, ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విటలమ్మ, రాణి, అక్షదా, సుగుణ, మంజుల, స్వరూప,పద్మ, లక్ష్మీ, నవనీత పాల్గొన్నారు.

మాటల గారడితో మోసం చేస్తున్న కేసీఆర్..



నవతెలంగాణ -సదాశివపేట

సీఎం కేసీఆర్ మాటల గారడితో ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వరరావు దేశ్ పాండే అన్నారు. బీజేపీ పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద శుక్రవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక తహసీల్దార్ సరస్వతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేశ్వరరావు దేశ్ పాండే, జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, ఉపాధ్యక్షులు సురేందర్‌లు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేసీఆర్ మాటల గారడీతో ప్రజలను మోసం చేస్తున్నారని.. ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. జరగబోయే ఎన్నికలలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ మండల ప్రధాన కార్య దంర్శులు కూచిని సతీష్, సుధాకర్, నాయకులు మోహన్ రెడ్డి, సంతు, శివలింగం, శ్రీశైలం, నవీన్, శక్తి కేంద్ర ఇన్చార్జి లు, పోలింగ్ బూత్ సభ్యులు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు సస్యరక్షణా చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-జోగిపేట



ఇటీవల కురిసిన వర్షాల దృష్ట్యా రైతులు పంట పొలాల్లో సస్యరక్షణా చర్యలు చేపట్టాలని ఆందోల్ మండల వ్యవసాయ శాఖ అధికారి విజయరత్న రైతులకు సూచించారు. మండల పరిధిలోని నేరేడు గుంట గ్రామంలోని పత్తి పంటను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్షం వల్ల పంటలో నీరు బాగా నిలిచి మొక్క వేరు వ్యవస్థ కుళ్ళిపోతుందన్నారు. వీలైనంత తొందరగా రైతులు కాలువలు ఏర్పాటు చేసి నీటిని బయటకు పంపించాలన్నారు. వర్షాలు ఆగిన తర్వాత కాపర్ ఆక్సి క్లోరైడ్ (సీఓసీ) 3శాతం శాతం లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని.. లేదా కార్బండిజం 1శాతం లీటర్ నీటికి కలిపి వేరు వ్యవస్థ తడిచేలా పిచికారి చేసుకోవాలన్నారు. భూమిలో అధికంగా నీరు నిల్వ ఉండటంతో మొక్క సూక్ష్మ పోషకాలు తీసుకోదని.. కాబట్టి 13-0-45 మరియు ఫార్ములా 4 లేదా ఫార్ములా 6 కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఆమె వెంట వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి సభ్యులు నారాయణ , కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అమీన్‌పూర్ మున్సిపాల్టీ అభివృద్ధి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులోని ఇండస్ వ్యాలి సొసైటీలో సుమారు పది లక్షల అంచనా వ్యయంతో మున్సిపల్ నిధులతో సీసీరోడ్లు మరియు ప్యాచ్ వర్క్‌కు స్థానిక చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను కాలనీ వాసులు శాలువాతో సత్కరించారు. అంతనరం చైర్మెన్ మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనుల్లో ముం దస్తు ప్రణాళికలతో ముందుకు పోతున్నామన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ కొత్త మున్సిపాల్టీ అయినా తెల ంగాణలోని అన్ని మున్సిపాల్టీలకు పోటీగా అభివృద్ధి కొనసాగిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ప్రవీణ్,కో ఆప్షన్ సభ్యులు యూనుస్, బీఆర్ఎస్ నాయకులు జనార్దన్ రెడ్డి, దాసు యాదవ్, మహేష్, విజయ్, కాలనీ ప్రెసిడెంట్ భవ, వైస్ ప్రెసిడెంట్ నరసింహ, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఈనెల 12న పోలీస్ వాహనాల విడి భాగాల వేలం

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

వివిధ పోలీస్ స్టేషన్‌లలో డ్యామేజ్ అయిన వివిధ రకాల విడిభాగాలు, పోలీస్ వాహనాలకు వాడిన టైర్లు, బ్యాటరీలను ఈనెల 12వ తేదీన వేలం వేయనున్నట్టు సీపీ. ఎన్.శ్వేత తెలిపారు. పెద్ద కోడూరు గ్రామ శివారులో ఉన్న జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో డ్యామేజ్ అయిన పోలీసు వాహనాలకు వాడిన టైర్లు, బ్యాటరీలు, వివిధ రకాలైన డ్యామేజ్ అయిన ఇతర వస్తువులు వేలంపాట కోసం యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ చైర్మెన్‌గా అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు, వైస్ చైర్మెన్ ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్‌లు ఉండగా, కమిటీ మెంబర్లుగా సిద్దిపేట ఏసీపీ సురేందర్ రెడ్డి, ఎంటీఓ ఆర్ఐ ధరణి కుమార్‌లను నియమించినట్లు తెలిపారు. వేలంపాట విషయంలో సందే హాలు ఉంటే సాయిప్రసాద్, ఆర్ఎస్ఐ 8978792606, వెంకటేశం, ఏఆర్ఎస్ఐ 9440504908, విజయ్, ఏఆర్ కానిస్టేబుల్ 9550936373 నెంబర్‌లలో సంప్రదించాలన్నారు.



విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

నవతెలంగాణ-గుమ్మడిదల

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. మండలంలో శుక్రవారం నల్లవల్లి, కానుకుంట, గుమ్మడిదలతో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కెరియర్ గైడెన్స్, నోట్ బుక్స్‌లను అంజిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చే విధంగా విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు యాదగిరి, కానుకుంట ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, రాజ్‌రెడ్డి, రాఘవ రెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, విజయ్ కుమా ర్, కృష్ణ, ఆర్ సత్యనారాయణ, జగన్ గౌడ్, మురళీధర్ రెడ్డి, నరసింహ, శ్రీనివాస్, జె రమేష్ గుప్తా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సభకు బయల్దేరిన విద్యార్థులు

నవతెలంగాణ-సదాశివపేట

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సందర్భంగా సంగారెడ్డిలో నిర్వహిస్తున్న బహిరంగ సభ ర్యాలీకి సదాశివపేట నుంచి విద్యార్థులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు వి.ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు నేడు సంగారెడ్డిలో నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ సందర్భంగా ర్యాలీలు, బహిరంగ సభకు సదాశిపేట పట్టణం నుంచి 600 మంది విద్యార్థులను బయల్దేరారన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ ప్లీనరీ సమా వేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ ప్లీనరీ సమా వేశాలను కొంతమంది మతోన్మాదులు ఏబీవీపీ గుండాలు అడ్డుకోవాలని చూడడం దురదృష్టమన్నారు.

బాధిత కుటుంబానికి జెడ్పీటీసీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన బొడ్డు దుర్గయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న శివంపేట జెడ్పీటీసీ పబ్బమహేష్ గుప్తా శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,, ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, నాయకులు ఖదీర్, రాజు, బాబు, బిక్షపతి ,లింగం, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

రహదారుల విస్తరణకు నిధులు మంజూరు



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట నియోజకవర్గం పలు ఒక వరుస రహదారుల నుండి రెండు వరుస రహదారులు నిర్మాణాలకు రూ.30 కోట్ల 65 లక్షలు నిధులు మంజూరు అయినట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిద్దిపేట నలుదిశలా రహదారుల అభివృద్ధి జరిగిందని , పట్టణానికి సమీప ప్రాంతాలు అన్ని నాలుగ వరుస రహదారుల మార్చుకున్నామని తెలిపారు. అదే క్రమంలో గ్రామీణ ప్రాంత రోడ్లు ఒక వరుస రహదారుల నుండి రెండు వరుస రహదారుల అభివృద్ధి చేసుకున్నట్లు చెప్పారు. హన్మకొండ రోడ్డు రాజ్ గోపాల్ పెట్ గ్రామం నుండి వయా గోనెపల్లి మీదుగా ఇబ్రహీంనగర్, కరీంనగర్ రాజీవ్ రహదారి వరకు 8.30 కి.మీ ఒక వరుస గా ఉన్న రహదారిని రెండు వరుసలుగా విస్తరణ కు రూ.14 కోట్ల 50 లక్షలుఅని చెప్పారు. సిద్దిపేట అర్బన్ మండలం కిష్టసాగర్ గ్రామం నుండి సిద్దిపేట బై పాస్ రోడ్డు లోని టిటిసి భవన్ వరకు 2.20 కి.మీ ఉన్న ఒక వరుస రహదారి ని రెండు వరుస రహదారి విస్తరణకు కొరకు రూ.3కోట్ల 65 లక్షలు , చిన్న కోడూర్ మండలం గంగాపూర్ గ్రామం నుండి విఠలా పూర్ గ్రామం వరకు 5.80 కి.మీ ఒక వరుస గా ఉన్న రహదారి ని రెండు వరుసలుగా విస్తరణ కు రూ.12 కోట్ల 50 లక్షలు , మొత్తం 30 కోట్ల 65 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఇబ్రహీంనగర్ వరకు రెండు వరుస ల రహదారి విస్తరణ లో భాగంగా అక్కడ ఉన్న బ్రిడ్జ్, హై లెవల్ బ్రిడ్జ్ గా నిర్మాణం జరగనుందని తెలిపారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు.

సామాజిక పరివర్తన పాదయాత్రను విజయవంతం చేయాలి



నవ తెలంగాణ మిరు దొడ్డి

డీబీఎఫ్, బామ్ సేఫ్, దళిత బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు సామాజిక పరివర్తన పాదయాత్రను దుబ్బాక నియోజకవర్గంలో చేపట్టడం జరుగుతుందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. శుక్రవారం దుబ్బాక మండలం అకారం, రఘోత్తంపల్లి, గోసాన్‌పల్లి, గంబీర్‌పూర్, చీకోడ్, లచ్చపేట, దుబ్బాకలో పాదయాత్రపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పాదయాత్ర ఈ నెల 10 నాడు రాయపోల్ మండలం బేగంపేటలో ప్రారంభిస్తామని తెలిపారు. బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, హక్కులు,చట్టాలు ముఖ్యంగా ఓటు హక్కు వంటి సామాజిక అంశాలు, ప్రభుత్వ పథకాలు వంటి అంశాల పై ప్రజలకు అవగాహన, చైతన్యం కల్పించేందుకు సామాజిక పరివర్తన పాదయాత్ర దుబ్బాక నియోజకవర్గంలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్ర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ మల్లెపల్లి లక్ష్మయ్య పాల్గొని ప్రారంభిస్తారు. ఈ పాదయాత్రలో భాగంగా గ్రామాలలో ప్రజా సమస్యలు, రైతులు, కూలీలు, విద్యార్థులు, ఉద్యోగలు, మహిళలు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల హాస్టలలు సందర్శించి విద్యార్థుల సమస్యలను, సౌకర్యాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. సామాజిక పరివర్తన పాదయాత్ర దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని మండలాలలో చేపట్టడం జరుగుతుందని,ఈ పాదయాత్రకు దళిత బహుజన,ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, జర్నలిస్టు సంఘాలు, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు అన్ని వర్గాల మద్దతిస్తూ సహకారం అందించి విజయవంతం చేయడానికి సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా నాయకులు ఇస్తారగల్ల స్వామి, భీమ్ శేఖర్, నాంపల్లి పాల్గొన్నారు.

కేసీఆర్ దుకాణం బంద్ అవుతుందనే భయంతో బంద్ పథకాలు

కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

20 గంటలు త్రీఫేజ్ విద్యుత్ ఇచ్చినట్లు చూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తా

నవ తెలంగాణ - సిద్దిపేట

కేసీఆర్ దుకాణం బంద్ అవుతుందనే భయంతో బంద్ పథకాలు ఎన్నికల సమయంలో తీసుకొస్తున్నారని, ఎవరైనా గెలిచిన తర్వాత పథకాలను తీసుకురావాలిగానీ, ఎన్నికల ముందు తీసుకురావడం ఏంటని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం సిద్దిపేటలో ఓ పెండ్లికి హాజరైనా ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి హరీశ్‌రావు ఎక్కడ మాట్లాడిన 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెబుతున్నారని, 20 గంటలు త్రీఫేజ్ విద్యుత్ ఇచ్చినట్లు చూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తానని, మీరు రాజీనామా చేయాల్సిన అవసరం లేదని, ప్రజలకు క్షమాపణ చెప్తే సరిపోతుందని అన్నారు. కోంగరికల వద్ద 17న నా నియోజకవర్గంలో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. కర్ణాటకలో మాదిరిగా 5 కొత్త పథకాలు కాంగ్రెస్ నేత సోనియా గాంధీ చేత చెప్పిస్తామని అన్నారు. 4 కోట్ల ప్రజలు బాగుపడుతారని తెలంగాణ ఇస్తే, కేవలం కేసీఆర్‌వి 400 కుటుంబాలు మాత్రమే బాగుపడుతున్నాయని తెలిపారు. సోనియాగాంధీ బహిరంగ సభలో ఈ విషయం మాట్లాడుతారన్నారు. ప్రభుత్వ స్కూల్లో 70 వేల ఖాళీలుంటే 6 వేల ఉద్యోగుల ప్రకటన వేశారని తెలిపారు. అనేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని అన్నారు. ఎన్నికలు వస్తున్నాయని ప్రజలను మోసం చేయడానికి దళిత, బీసీ బంద్ అని తెరపైకి తెచ్చారన్నారు. తెలంగాణ ప్రజలు వీటిని గుర్తిస్తున్నారని అన్నారు. రూ.5 లక్షల కోట్ల అప్పులు చేశాడని, సంపాదనంతా మిత్తిలు కట్టడానికే సరిపోతుందన్నారు. హోంగార్డ్ రవీందర్‌ది ఆత్మహత్య కాదని, ప్రభుత్వ హత్య అని అన్నారు. జీతం అడిగినందుకు ఉన్నత అధికారి బెదిరింపుతో చనిపోయాడన్నారు. హోంగార్డులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామన్న కేసీఆర్ మోసగించాడని అన్నారు. తెలంగాణ ఇస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ జీరో ఐతదని తెలిసి కూడా ప్రజలు బాగుపడుతారనే సోనియా గాంధీ తెలంగాణను ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన



400 పెన్షన్ ఇప్పుడు నాలుగు వేల రూపాయలతో సమానమన్నారు. డబుల్ బెడ్ రూమ్ అని చెప్పి ప్రజలను మోసగించాడన్నారు. నాకు ప్రభుత్వం మీద అసంతృప్తి ఉందని, పార్టీ, నాయకుల మీద లేదన్నారు. పనికి రాని పథకాలు పెడితే దళితులు ఓట్లు వేస్తారని అనుకుంటున్నాడని, వరంగల్‌లో జర్నలిస్టులకు ఇళ్ల కట్టిస్తా అన్న కేసీఆర్ మరి చూపిస్తావా అని ప్రశ్నించారు. మంత్రి హరీశ్ రావు రోజు చెప్తున్నాడు కదా.. విద్యుత్ ఇస్తున్నం అని ఎక్కడో చూపించాలని కోరారు. కల్వకుంట్ల కుటుంబానికి నోర్లు ఉన్నాయని, వాళ్ల గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. బంగారు తెలంగాణ బతకలేని తెలంగాణగా మారిందన్నారు. 65 శాతం ఉన్న బీసీలకు మూడు మంత్రి పదవులు ఇచ్చారని, అదే రెడ్డిలు, వెలమలకు ఎనిమిది మంత్రి పదవులు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ సామాజికంగా అందర్నీ సమానంగా చూస్తుందన్నారు. నేను పదవులను ఆశించే వ్యక్తిని కాదని, అవసరమైతే నా నల్గొండ టికెట్‌ను ఇతరులకు ఇవ్వమని చెప్తానని అన్నారు. నేను బతికేది తెలంగాణ ప్రజల కోసమేనని అన్నారు. కెసిఆర్ ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, అత్తు, మీసం నాగరాజు, యాదగిరి, లక్ష్మి, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర అభినందనీయం

త్వరలో గౌరవెల్లి ప్రాజెక్టు నీటి విడుదల

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గంలో అన్ని మండలాలో సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని, మండల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులందరి పాత్ర అభినందనీయమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లకావత్ మానస అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సతీష్ కుమార్ గ్రామాలలో నూతనంగా గ్రామపంచాయతీల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. హుస్నాబాద్ మండలంలో అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కోసం అత్యధిక నిధులు తెచ్చుకున్నామని అన్నారు. రోడ్లు గ్రామపంచాయతీ భవనాలు, సామాజిక భవనాలు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు, నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ మిషన్ కాకతీయ ద్వారా అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. నియోజకవర్గం లో అవసరం ఉన్న చోట విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మించుకున్నామని, కాలువలపై చెక్ డ్యాములు నిర్మించుకున్నందున ప్రతి గ్రామంలో బావులు పుష్కలంగా జలకలతో ఉన్నాయని అన్నారు. దీంతో పంటలకు సమృద్ధిగా నీరు అందుతుందని సంతోషం వ్యక్తం చేశారు. పెన్షన్లు, రేషన్ కార్డులు అర్హులైన అందరికీ అందిస్తామని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో మాట్లాడతామని అన్నారు. అక్కన్నపేట మండలంలోని కొన్ని గ్రామాలు ప్రజల అభిప్రాయం మేరకు హుస్నాబాద్ మండలంలో కలపాలని కోరినందున ఆయా గ్రామాలను త్వరలో హుస్నాబాద్ మండలంలో కలుపుతామని అన్నారు. హుస్నాబాద్ మండలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ



గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయి ట్రయల్ రన్ కూడా విజయవంతంగా నిర్వహించుకున్నామని అన్నారు. కాళేశ్వరం నీళ్లు గౌరవెల్లి ప్రాజెక్టులోకి తీసుకువచ్చామని త్వరలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని అన్నారు. కొంతమంది గౌరవెల్లి ప్రాజెక్టు పై ఓర్వలేని తనంతో కుట్రపూరితంగా కేసులు వేశారన్నారు. అయినా విజయవంతంగా ప్రాజెక్టును పూర్తి చేశామని, ఇప్పుడు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేశారు. అదికూడా త్వరలో వీగిపోతుందని, కేసు వేసిన వారు ఎవరైనా రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అయినా ఆలోచించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి , ఏఎంసి చైర్పర్సన్ రజిని , వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ- కొల్చారం

మండలంలోని కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ తిరునగరి గోదావరి స్థానిక ఏడుపాయల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటి చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, బీఆర్‌ఎస్వీ జిల్లా అద్యక్షుడు పట్లోళ్ళ సుధీర్ రెడ్డి, జడ్పీటీసీ మేఘాల సంతోష్, నాయకులు కాశీనాథ్, ఆత్మకమిటి డైరెక్టర్ తుక్కాపూర్ అంజనేయులు, సొసైటీ డైరెక్టర్ సోమ నర్సింహులు, చిలప్ చెడ్ ఎంపీడీవో శశి ప్రభ, కృష్ణా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





